




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 208, పేజీలు : 10+4 వెల : 6.50







ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 208, పేజీలు : 10+4 వెల : 6.50

జెపి నడ్డాతో నేడు నటుడు నితిన్ భేటీ 2లో

ప్రార్ధనలకు వెళ్లకుండా హురియత్ చైర్మన్ అడ్డగింత 5లో

## కాంగ్రెస్‌కు 'నై' గులాం

### పదవులు, ప్రాథమిక సభ్యత్వానికి సైతం ఆజాద్ రాజీనామా

### రాహుల్ వల్లే కాంగ్రెస్‌కు ఈ దుస్థితి అంటూ నిశిత విమర్శలు

### సోనియాకు లేఖ పంపిన గులాం నబీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేత, 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీకే సేవలందించిన కేంద్రమాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్ కాంగ్రెస్ పార్టీలోని అన్నిపదవులతోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఆయన పంపించారు. తన రాజీనామాలేఖలో తన రాజకీయ అరంగేట్రం కాంగ్రెస్‌పార్టీతోనే జరిగిందని, జమ్ము కాశ్మీర్ యువజన కాంగ్రెస్ అద్యక్షుడిగా ప్రారంభించిన తన రాజకీయ జీవితం అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పార్టీ ఉపాధ్యక్షుడిగా వచ్చిన తర్వాత పార్టీలో అప్పటివరకూ కొన సాగుతున్న సంప్రదింపుల ≫2



## కడ ఊపిరిదాకా రాజ్యాంగ పరిరక్షణకే కృషి

- సాధారణ కుటుంబం నుంచి 'సుప్రీం'దాకా ఎదిగా..
- కరెంటును చూసింది నా 12వ యేటనే..
- జడ్జిల పోస్టుల భర్తీ చాలా వరకు పూర్తి
- న్యాయ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం పెంచాలి
- వీడ్కోలు సభలో కృతజ్ఞతలు తెలిపిన ఎన్వీ రమణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** న్యాయస్థానాల్లో పెండింగ్‌కేసుల పరిష్కారం అనేది ఇపుడు న్యాయవ్యవస్థకు అతిపెద్ద సవాల్‌గా నిలిచిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ పేర్కొన్నారు. చీఫ్‌జస్టిస్‌గా శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఆయనకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ప్రసంగించారు. పెండింగ్‌ఫరిష్కారానికి తగినంతగా సమయం కేటాయించలేకపోయానని, కేసుల లిస్టింగ్, పోస్టింగ్ వంటి వాటికి పూర్తిస్థాయి సమయం కేటాయించలేకపోయానన్నారు. ≫2

## వరంగల్ బిజెపి సభకు హైకోర్టు అనుమతి

### సభలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దని ఆంక్షలు

### పెద్ద ఎత్తున జనం తరలింపునకు ఏర్పాట్లు

### హాజరు కానున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు26:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్ర ముగింపు సందర్భంగా హనుమకొండలో నిర్వహించనున్న సభకు రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నాడు అనుతిచ్చింది. 27వ తేదీ సాయంత్రం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ నిర్వహించాలని బిజెపి నిర్ణయించింది. సభకు ముఖ్య అతిధిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఈ క్రమంలో సభకు పోలీసుల నుంచి అనుమతి లేదని, అందువల్ల రద్దు చేస్తున్నట్లు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ తెలిపారు. దీంతో బిజెపి నాయకులు హైకోర్టును ఆశ్రయిం చారు. లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై మధ్యాహ్నం 2-30 గంటలకు విచారణ జరిపిన ధర్మాసనం బండి సంజయ్ ప్రజా సంగ్రామయ యాత్ర ముగింపు సభకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది.

సభలో నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరని హామీ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.

ప్రజా సంగ్రామయాత్ర ముగింపు సందర్భంగా శనివారం హనుమ కొండలోని ఆర్ట్స్ కాలేజీలో బిజెపి భారీ బహిరంగ సభ తలపెట్టింది. ఈ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరు కానున్నారు. అయితే ఈ సభకు అనుమతి లేదని కాలేజీ యాజమాన్యం గురువారం వెల్లడించింది. సభకు పోలీసుల అనుమతిలేదని తెలిపింది. పోలీసుల పర్మిషన్ లేనందున తాము అనుమతించలేమని వివరించింది. అయితే ఇప్పటికీ పోలీసులు అడ్డుకో వడంతో వాయిదా పడిన ప్రజా సంగ్రామయాత్రకు హైకోర్టు అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో భారీ సభ నిర్వహించేం దుకు సిద్ధమవుతున్న బిజెపి శ్రేణులు అనుమతి నిరాకరణపై మరోసారి ఉన్నత న్యాయస్థా నాన్ని ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై మధ్యాహ్నం 2-30 గంటలకు విచారణ జరిపిన సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం సభకు పర్మిషన్ ఇచ్చింది. సభలో నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరని హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, సభను విజయవంతం చేసుకునేందుకు బిజెపి అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పెద్ద ఎత్తున జనం తరలింపునకు నేతలకు టార్గెట్లు నిర్దేశించింది.

**సభలు,సమావేశాలపై నిషేధం**

కాగా, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోబహిరంగ సభలు, సమావేశాలు, ≫2

## జార్ఖండ్ సిఎం సోరెన్‌పై అనర్హత వేటు!



### ముఖ్యమంత్రి హోదాతో తనకుతానే గనుల లీజు కేటాయింపు

### గవర్నర్ రమేష్ బైస్‌కు ఎన్నికలసంఘం సీల్డ్‌కవర్ సిఫారసులు

### సోరెన్ వారసునికోసం రాష్ట్ర యుపిఎ తర్జనభర్జనలు

**రాంచి, ఆగస్టు 26:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఎమ్మెల్యేగా కొనసాగడానికి అనర్హుడని రాష్ట్రంలోని గనులను తనకుతానే కేటాయించుకోవడం చట్టవిరుద్ధమని, రాజ్యాంగంలోని నిబంధనలను అనుసరించి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హతలేదని ఎన్నికల సంఘం చేసిన సిఫారసులు ఇపుడు గవర్నర్ నోటిఫికేషన్‌కోసం వేచి ఉన్నాయి. రాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్ ఏనిమిషంలో అయినా నోటిఫికేషన్ వెలువరిస్తే భవిష్యత్తు కార్యాచరణపై ఇపుడు సోరెన్ యుపిఎ వర్గాలన్నింటితోనూ కలిపి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసారు. సిఎం సోరెన్ ప్రభుత్వ ≫2

## కెసిఆర్ ఎనిమిదో నిజాం

### కవితపై వచ్చిన ఆరోపణలపై సిఎం స్పందించాలి: బండి సంజయ్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు26, ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబ అవినీతిని బయటపెట్టేందుకు ప్రస్తుతం జరిగే ఈ కౌరవ, పాండవ యుద్ధంలో ధర్మమే తప్పకుండా గెలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామశివారున ఆగిపోయిన ప్రజాసంగ్రామ యాత్రను అదేవిడిది వద్ద శుక్రవారం బండిసంజయ్ యాత్రను తిరిగి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కెసిఆర్ తన కూతురు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణం గురించి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక అక్రమ అరెస్టులకు పాల్పడ్డాడని విమర్శించారు. ఉన్నత న్యాయస్థానంపై నమ్మకం ఉందని చివరకుధర్మమే గెలిచిందని తెలిపారు. అందుకే హైకోర్టు తన యాత్రకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదెలే అని యాత్రను సంపూర్ణంగా పూర్తిచేసి వరంగల్ సభ నిర్వహించి తీరుతామని స్పష్టంచేశారు. తన యాత్ర వల్ల కెసిఆర్ కుటుంబ భాగోతం బయటపడుతుందనే భయంతో యాత్రకు అడుగడుగునా అడ్డగించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

కూతురు కవిత లిక్కర్‌స్కామ్‌పై వస్తున్న ఆరోపణలనుంచి ప్రజల దృష్టి మరల్చడానికి సీఎం కేసీఆర్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని యాత్రకు భంగం కలిగించారని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ నిజాంనవాబు అరాచక పాలన కొనసాగుతుందని, కేసీఆర్ ఎనిమిదవ నిజామన్నారు. ఆనాటి నిజాం పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని, ఆ నిజాం పీడ విరగడయిందనుకుంటే కేసీఆర్ రూపంలో మరోనిజాం పాలన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నియంత పాలన, కుటుంబ పాలన నిజాం పాలనను భూస్థాపితం చేయడానికే తాను ప్రజాసంగ్రామయాత్ర చేస్తున్నానని ఎంపీ సంజయ్ పేర్కొన్నారు.

## కొత్త సిజెఐ లలిత్ నేడు ప్రమాణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉమేష్ ఉదయ్ లలిత్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. కొత్త సిజెఐగా ఆయనతో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ 1957 నవంబరు 9న జన్మించారు. 1983లో న్యాయవాదవృత్తిని ప్రారంభించారు. 1985 డిసెంబరు వరకూ బాంబే హైకోర్టులో ప్రాక్టీసుచేసిన లలిత్ ఆమరుసటి ఏడాదే సుప్రీంకోర్టులో ప్రాక్టీసు షురూ చేసారు. 2014 ఆగస్టు 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక కీలక కేసులతీర్పుల్లో జస్టిస్ లలిత్‌కూడా బెంచ్‌పై ఇతర న్యాయమూర్తులతో భాగ స్వామిగాఉన్నారు. అయితే ఆయన పదవిలో ≫2




## విద్యార్థిని ఆత్మహత్య


### టీచర్ మందలింపే కారణం!

**హాయత్‌నగర్ (హైదరాబాద్), ఆగస్టు 26 ప్రభాతవార్త:** స్కూల్‌లో టీచర్ మందలించిందన్న మనస్థాపంతో విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. విద్యార్థి ≫2

## ఎడ్‌సెట్‌లో 96.84% అర్హత

### ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** 2 సంవత్సరాల బిఇడి కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2022 ఫలితాల్లో 96.84 శాతంమంది అర్హత సాధించారు. డిగ్రీ ఫలితాలు వెలువడిన అనంతరం ఎడ్‌సెట్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఎడ్‌సెట్-2022 ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఎడ్‌సెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఎడ్‌సెట్ దరఖాస్తుల్లో 75 శాతానికిపైగా బాలికలు ఉండటం విశేషం. ఎడ్‌సెట్ పరీక్షను జులై 26న నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎడ్‌సెట్ పరీక్షను రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిర్వహించారు. ఎడ్‌సెట్ పరీక్షకు 38,091 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 31,578 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 30,580 మంది అర్హత సాధించారు. పరీక్ష రాసిన వారిలో 96.84 శాతం మంది అర్హత సాధించారు. పరీక్షకు 6712 మంది బాలురు దరఖాస్తు చేసుకోగా వారిలో 5413 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 5334 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 98.54 శాతం అర్హత సాధించారు. 31,379 మంది బాలికలు దరఖాస్తు చేసుకోగా వారిలో 26,165 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 25,246 మంది అర్హత ≫2



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.45 కోట్లు

మరణాలు-64.83 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 10,725

మరణాలు - 36

**తెలంగాణలో**

తాజా కేసులు- 290

మృతులు -0

## త్వరగా ఉద్యోగ నోటిఫికేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు26:** రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఉద్యోగ నియామక ప్రక్రియపై బిఆర్కే భవన్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, అన్ని శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు, టిఎస్‌పీఎస్‌సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సహా నియామక సంస్థల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. అసెంబ్లీ వేదికగా సిఎం కెసిఆర్ ప్రకటించిన 80వేల ఉద్యోగాలభర్తీ ప్రక్రియ పురోగతిపై హరీశ్‌రావుఅధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు దాదాపు 50వేల నియామకాలకు అనుమతి ఇచ్చినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. అందులో సగం కూడా నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. గ్రూప్ 3,4సహా, ఇంజనీర్ల నియామకం, గురుకులాల సహా ఇతర నోటిఫికేషన్ల విషయంలో ఆలస్యం చేయవద్దని ఆదేశించినట్లు తెలిసింది. వీలైనంత త్వరగా నోటిఫికేషన్లు జారీ చేయాలని, సర్వీసు నిబంధనలు సహా ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సవరణలు అవసరమైతే చేయాలని మంత్రి చెప్పినట్లు సమాచారం.

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# 'ధరణి' తిప్పలు తప్పించరా?

భూముల రికార్డు పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి భరోసా కల్పించడాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా తెలంగాణవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసంలో కొట్టుకమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పూర్తిపారదర్శకంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. దీని విషయంలో ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు అందాయి. ప్రజాప్రతినిధుల దగ్గరకు కూడా ఎందరో రైతులు తమగోడును వెల్లబోసుకున్నారు. ప్రజాప్రతినిధులు నిస్సహాయస్థితిలో ఉన్నారు. అయితే ఈ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల గూర్చి సూచనలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కమిటీని నియమించింది. జూన్ 14వ తేదీన మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో రాష్ట్ర ఆర్థికమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశం అయ్యారు. సమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తు తీసుకున్నారు. మొత్తం గ్రామం నుండి ఆ ఒక్క రోజులో 270వరకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సమగ్రంగా పరిశీలించి ఉన్నతస్థాయిలో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆతర్వాత కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించినట్లు గ్రామస్తులు చెప్తున్నారు. సంస్కరణలు, చట్టాలు ఎన్ని తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలు సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలుచేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయా? అయితే వాటిని ఎవరు, ఎలా పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆదినుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో సవరణలకు శ్రీకారం చుట్టారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయేతప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం, 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరోచట్టాన్ని తెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్త కాలు చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈ విషయం చర్చకువచ్చింది. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూపోతున్నారే తప్పకానీ ఇప్పటికీ ఏకేటగిరిలో ఎంత భూమిఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములు ఎన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనే చెప్పొచ్చు. పోడు భూముల సమస్య రావణ కాష్టంలాగా రగులుతూనే ఉన్నది. ఘర్షణలు జరుగుతున్నాయి. ఆందోళనలకు దిగుతున్నారు. కానీ అతీగతీ లేకుండాపోతున్నది. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగిందే. భూరికార్డు నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం, భూ పరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. ఏకగావక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలు, చట్టంలో రూపొందించారు. ఇవి తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. చిన్న పొరపాటుకు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సివస్తుంది. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడం కూడా దళారులకు కల్పతరువుగా మారింది. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి.

> కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.



సిసి కోల్టన్

> డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునేవాళ్లు డబ్బుకోసం ఏమైనా చేస్తారు.



మహాత్మాగాంధీ

# ప్రగతి ఫలాలు దక్కేదెవరికి?

మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగలరనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి.

**బి. లలితానంద ప్రసాద్**

ఆజాదీకా అమృతోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. ఇవి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఈప్రత్యేక సందర్భంగా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు, వ్యాఖ్యలు, విశ్లేషణలు వచ్చాయి. అన్నింటా గత వైభవం ప్రస్తావన ఉన్నంతగా వాస్తవ ప్రస్తావనలు లేకుండటం గమనార్హం. అన్నింటికీ మించి రాజకీయ ప్రస్తావనలు ఉన్నట్లుగా ఆర్థిక అంశాలు లేకపోవడం విచారకరం. నిజానికి ఆర్థిక స్వతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదని మహాత్ముడి లాంటి వారుచెప్పింది అక్షరాలా నిజం. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటే మనం మరీ మురిసిపోవలసిందంతగా ఏమీ లేదు. గత శతాబ్దం చివరి వరకూ ఎదుర్కొన్న విదేశీ మారక నిల్వల సమస్యలు, లండన్లో బంగారం తాకట్టుపెట్టి విడిపించడం, ఆహారపదార్థాలపై అరవయ్యో దశకంలో అమెరికాపై ఆధారపడటం లాంటివి నుండి కోవిడ్-19 సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా గొలుసుల అడ్డంకులధిగమించే ప్రయత్నం లాంటివి సామాన్యమైనవి ఏమీ కావు. అదే సమయంలో ప్రస్తుతం మనదేశం అంతర్జాతీయ ప్రామాణిక సూచికల్లో అట్టడుగున తలసరి ఆదాయంలో 130గా జీవన ప్రమాణంలో 133గా, పిల్లలు పాఠశాలలో గడిపే సంవత్సరాల్లో 137గా ఉండటం మనదేశం వాస్తవస్థాయికి, స్థితికి అద్దం పడుతుంది. ఇతరేతర సూచికల్లోనూ అట్టడుగునుండడం శోచనీయం. స్వాతంత్ర్యానంతరం నుండి ఏడున్నర దశాబ్దాలలో గణనీయంగా వివిధ రంగాల్లో ప్రగతి సాధించినట్లుగా ఆయా గణాంకా వివరాలు నిరూపిస్తున్నవి. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలి. అయితే ఈ సాధించిన ప్రగతి ఫలాలు ఎవరి చేతుల్లో చేరాయి? అవి ఎవరికీ ఎంతవరకు అందాయి? అని ఆత్మపరిశీలన చేసుకుంటే ఈ సమస్తం ఏ కొందరికో అత్యధికంగా దక్కాయి. సాధించిన ప్రగతి ఫలాలన్నీ ఎంతగా కేంద్రీకృతమయ్యాయో తెలుపుతాయి. 1961లో మనదేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద 11.9 శాతం దేశ సంపద పోగుపడగా 2020 నాటికల్లా అది 42.5 శాతానికి పెరిగిపోయింది. నైట్‌ఫ్రాస్ట్ వెల్త్ రిపోర్టుప్రకారం 2021లో మనదేశం ప్రపంచ బిలియనీర్లలో చైనా, అమెరికాల తర్వాత మూడోస్థానంలో ఉంది. ఈ కరోనా కాలంలోనే ఈ కుబేరులు 145 మంది సంపద 11 శాతం పెరిగింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికం. ఆక్స్ఫామ్ 2022 రిపోర్టు ప్రకారం మన బిలియనీర్ల సంపద కోవిడ్-19 కాలంలో రెట్టింపయింది. వీరిలో తొలిపదిమంది సంపద దేశంలో పిల్లలందరికీ ఇరవైఐదు సంవత్సరాల పాటు పాఠశాల, ఉన్నత విద్య అవసరాలను తీర్చగలదు. ఇవేకాక బ్రిటిష్ కాలం నాటికీ ఇప్పటికీ సంపద పెరుగుదల అసమానతలు ఎంతగా ఉన్నాయో 1922-2014కు సంబంధించి ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు థామస్ పికెటి, లూకాస్ ఛాన్సు, 2017లో సంయుక్తంగా ప్రచురించిన పరిశోధన పత్రంలో వెల్లడించారు. నానాటికీ తీసికట్టు నాగంబొట్లుఅన్నట్లు ఇప్పుడు పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఆక్స్‌ఫామ్ ఇండియా 2022 ప్రకారం దేశంలో మహాసంపన్న 98మంది కుబేరుల ఆస్తుల విలువ 65వేలఏడు వందల కోట్ల డాలర్లు. ఇది దేశ జనాభాలో 40 శాతం అంటే 55 కోట్లమంది ప్రజల సమస్త ఆస్తుల విలువతో సమానం. 2021లో భారతీయ బిలియనీర్లసంఖ్య 39శాతం పెరిగింది. కరోనా మహమ్మారి ప్రారంభదశలోనే మనదేశంలో 80శాతం కుటుంబాల ఆదాయం తగ్గిపోయింది. పది శాతం శ్రీమంతుల చేతుల్లో 54 శాతం సంపద ఉండేది. అది ఇప్పుడు 80 శాతానికి పెరిగింది. అట్టడుగు నుండి పైవారి మధ్య అంతరం అంతకంతకు మరింత పెరిగింది. పేదలు, నిరుపేదలు, దిగువ, ఎగువ మధ్యతరగతి అందరి ఉమ్మడి సంపద ప్రస్తుతం 14శాతం మాత్రమే. పొట్టకూటి కోసం రెక్కలు అమ్ముకుంటున్న వారిసంఖ్య 90కోట్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో పనిచేయువారు రెండు కోట్లు మాత్రమే. రైతులు, గ్రామీణ కార్మికులు నానాటికీ వ్యవసాయరంగాన్ని వదిలి పట్టణాల దారిపడుతున్నారు. మన పాలకులకు సంపన్నుల పట్ల అపారమైన ప్రేమ, అంతులేని అనురాగం, ఎడతెగని ఆత్మీయ అనుబంధం. దాన్నిఎప్పుడూ దాచుకోరు. ఇందుకు దాఖలాలనేకం. మచ్చుకి ఇక్కడి పన్నులను పరిశీలిస్తే మనదేశంలో వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను కాగా ఇతర సంపన్న దేశాలలో ఇది 45 నుండి 64 శాతం వరకు ఉంది. కార్పొరేట్ ఆదాయంపై మనం వసూలు చేసేది 22 శాతం. కాగా సంపన్నదేశాల్లో 19 నుండి 30 శాతం మేరకు. వారసత్వ ఆస్తులపై పన్ను మన దేశంలో అసలే లేదు. సంపన్న దేశాల్లో 15 శాతం నుంచి 55 శాతం మేరకు విధిస్తున్నారు. ఇదంతా మన జీడీపిలో ప్రతిబింబిస్తోంది. పన్నుల రూపంలోని మన స్థూల దేశీయోత్పత్తిలో వాటా 17.87 శాతం కాగా సంపన్నదేశాల్లో వారి జిడిపిలో ఇదే 24 నుండి 47 శాతం మేరకు ఉంది. ఈ వివరాలు మన పాలకులకు అనాదిగా సంపన్నుల పట్ల గల మమకారానికి నిలువెత్తు నిదర్శనం. అదే సమయంలో సామాన్యుల పట్ల వారికి గల చిత్తశుద్ధికి కొలబద్ధ. దేశ పారిశ్రామిక ప్రగతికి పునాదులు అయిన ప్రభుత్వరంగ సంస్థలు నిస్సంకోచంగా ఏ కొందరిపాలో గావించడం సంపద కేంద్రీకృతం కావడం కాదా? పాలకుండ లాంటి వాటిని పరులపాలు గావించడం కాదా? జనవాళి ఎప్పటికప్పుడు పాలకులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడం కాదా? ఇది అత్యంత బాధతారాహిత్యంగా మిగలదా? జవాబుదారీతనం లోపించడం తెలుపదా? అంతపెద్ద ప్రభుత్వం, భారీ యంత్రాంగం వగైరాలు సమిష్టిగా చేయలేని దాన్ని కొందరు వ్యక్తులు చేయగల రనుకోవడం స్వీయ అసమర్థతను ప్రదర్శించటం కాదా? సంపద సృష్టి సమస్త వనరుల సద్వినియోగం, సమిష్టి కృషి వల్లనేసాధ్యం. వనరులన్నీ అందరికీ చెందినవి. వాటి వినియోగ ఫలాలుఅందరికీ దక్కాలి. సమంగా పూర్తిగాకాకున్నా వీలైనంతగా అసమానతలు తొలగించేటట్లుగా ఉండాలి. మన రాజ్యాంగం ఇదే హామీ ఇస్తోంది. అధికరణ 39 సి ద్వారా సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా. అలాగే వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించాలని అధికరణ 38-2 చెబుతోంది. కానీ ఇంతకాలం జరిగింది. ఇంకా జరుగుతోంది, ఇకముందు జరగబోయేది అందుకు పూర్తిగా భిన్నం. సేద్యం సంపద జీవనాధారం. దానికి వేదన మిగిల్చరాదు. పైన పేర్కొన్న ఆయా గణాంక వివరాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నవి. వీటిలో మార్పురాకుంటే, తేకుంటే ఇలాంటివి, ఇంకా ఎలాంటి ఉత్సవాలయినా నిరర్థకం. అవి పరవంచనతోపాటు ఆత్మవంచన కూడా అవుతుంది. మనది లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య రాజ్యాంగం. సౌభ్రాతృత్వం, చట్టబద్ధపాలన, అస్పృశ్యతా నివారణ, సకల పౌరులకు సమాన అవకాశాలు, దేశసిరిసంపదల్లో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం లాంటివి దీనిలో సమున్నత లక్ష్యాలు. ఇవి ఎంతవరకు నెరవేరుతున్నాయో? ఏదిశగా పయనిస్తున్నాయో పై వివరాల్లో ప్రస్ఫుటమవుతుంది. కనీసం ఈ స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా వాటిని ప్రాతిపదికగా తీసుకుని సమస్త అపసవ్య, అధ్వాన్న స్థితిగతులను సరిదిద్దుకుని ప్రగతి ఫలాలు అందరికీ దక్కునట్లు, రాజ్యాంగ ఆకాంక్షలు నెరవేరేలా రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన, దాన్ని అన్ని విధాలా కాపాడాల్సిన బాధ్యులంతా నిరంతరం నిజాయితీగా తగు చర్యలు, సత్వరం చేపట్టాలని ప్రజలంతా ఆశతో ఎప్పటిలా నిరీక్షిస్తున్నారు. ●

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

**కామిడి సతీష్‌రెడ్డి**

మహిళలకు ఓటు హక్కు ఇచ్చే ప్రకటనపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 1920వ సంవత్సరంలో రాజ్యాంగంలోని 19వ సవరణ ద్వారా తీర్మానం చేసింది. సంవత్సరంలో అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి అయిన బైస్బిడ్జ్ కోల్బి అమెరికా మహిళలకు రాజ్యాంగపరమైన ఓటుహక్కును ఇచ్చే ప్రకటనలపై సంతకం చేసిన రోజు జ్ఞాపకార్థంగా ఆగస్టు 26తేదీని మహిళా సమానత్వం దినోత్సవంగా తీసుకున్నారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. 1971లో సమానత్వం కోసం పోరాటాలు చేశారు. 1973లో మహిళల సమాన హక్కులు, సమస్యలపై పోరాటాలు కొనసాగుతున్న సందర్భంలో న్యూయార్క్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ బెల్లా అబ్జుగ్ ఆగస్టు 26 మహిళ సమానత్వ దినం జరుపుకొనుటకు తీర్మానం ప్రవేశపెట్టగా అప్పటిఅమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ప్రకటన విడుదల చేశాడు. అలా 1973లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపిన తర్వాత మొట్టమొదటిసారిగా సమానత్వ దినాన్ని జరుపుకున్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మద్రాస్ రాష్ట్రం మహిళలకు ఎన్నికల్లో ఓటుహక్కును మంజూరు చేసింది. స్వాతంత్ర్యానంతరం మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326లో ప్రస్తావించబడిన విధంగా 1950లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు ఓటు హక్కు కల్పించబడింది. ప్రపంచంలో జరిగిన కొన్ని సర్వేల ఆధారంగా రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత తక్కువగానే ఉంది. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం విషయంలో భారతదేశం ప్రపంచంలో 20వస్థానంలో ఉంది. మహిళా అధ్యక్షులుగా ఎన్నుకొన్న దేశాలను గమనిస్తే గ్రేట్‌బిటన్, జర్మనీ, ఇజ్రాయిల్, భారత్, డెన్మార్క్ వంటి మరికొన్ని దేశాలు మహిళా అధ్యక్షులను ఎన్నుకున్నాయి. కానీ అమెరికా ఇప్పటివరకు మహిళలను అధ్యక్షులుగా ఎన్నుకోలేదు. మహిళల హక్కుల సాధన కోసం రోసా పార్క్స్, ఎలియనోర్ రూజ్వెల్ట్, మేరీక్యూరీ, జేన్‌గుడాల్ ఇలాంటి మహిళలు సమాజంలో పురుషులు, మహిళలు సమానమని పోరాటం చేశారు. మహిళల ఓటు హక్కు కోసం కాకుండా, విద్య, ఉపాధి అవకాశాల కోసం, రాజకీయాల్లో నిర్వహించడం కోసం పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళలు కోరుకుంటున్న సమస్యలు, అణచివేత, హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఎందుకోసం ఆగస్టు 26 మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్లు, వర్క్ షాపులు, సదస్సులు నిర్వహిస్తారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బాలికా దినోత్సవం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్టసేవలు అందించిన మార్గరెట్ థాచర్,





మార్టిన్‌కింగ్, మలాల యూసఫ్‌జాయ్ లాంటి నేతలు చరిత్రను, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి వీర వనితలు, సావిత్రిబాయి ఫూలే వంటి సంఘసంస్కర్తలు, పి.టి ఉష లాంటి క్రీడాకారులు, ఇందిరాగాంధీ లాంటి రాజకీయ నేతల చరిత్ర గురించి నేటితరం మహిళలకు ఆయా వేదికల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతోపాటు మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం కల్పిస్తే దేశం పురోగమిస్తుంది అని చెప్పవచ్చును. వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి. చట్టసభల్లో మహిళలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును 2014లోనే రాజ్యసభ ఆమోదం తెలిపినా, ఆ వెంటనే 15వ లోక్‌సభ రద్దుకావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేదకాలం నుండి ఇక మహిళలను సమానంగా చూసే సంస్కృతి మన దేశానిది. అలాంటిది స్వతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా మహిళలు ఇంకా వెనుకబడే ఉన్నారు. సమాజంలో కుమార్తె కన్నా, కుమారునికి ప్రాధాన్యం ఇచ్చే పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. శిశుహత్యలు, భ్రూణహత్యలు, అత్యాచారాలు, వరకట్న వేధింపులు లాంటి దురాచారాలు రూపుమాపినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పవచ్చు. అలాగే ఈ మధ్య హిందూ కుటుంబం ఆస్తిలో కొడుకులతోపాటు, కూతళ్లకు సమాన హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. హిందూ వారసత్వ సవరణ చట్టం 2005కు ముందు తండ్రి మరణించిన కూడా కూతురికి ఆ హక్కులు దక్కుతాయని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో విద్యకోసం పోరాటం చేసిన గొప్పవ్యక్తి నోబెల్ బహుమతి గ్రహీత న్యాయవాది, మలాల యూసఫ్‌జాయ్ మాటల్లో ప్రపంచం మొత్తం నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఒక స్వరంకూడా శక్తివంతమవుతుందని అన్నారు. అందుకే సమాజం నుండి స్త్రీ, పురుషుల వివక్షత లేకుండా చూసినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని ఆ దిశగా ప్రభుత్వాలు వారికి అవకాశాలు ఇవ్వాలని పలువురు శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు వివిధ సందర్భాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈ మధ్య తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో అధికారంలో ఉన్న మహిళల స్థానంలో భర్తల పెత్తనం, వారి బంధుగనం కూడా ప్రత్యక్షంగా సమావేశాల్లో పాల్గొనకూడదని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీచేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పవచ్చు. అయితే నేను ఏరంగంలో తీసిపోననే విధంగా అవకాశాలు కల్పించాలి. వారిని అన్ని రంగాల్లో భాగస్వాములను చేసినప్పుడే మహిళా సమానత్వం దినోత్సవ సార్థకత అవుతుంది. ●

# సుస్థిర అభివృద్ధిపై దృష్టిసారించాలి!

**డాక్టర్ యం. సురేష్‌బాబు**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఆర్థికసామాజిక మండలి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి రాజకీయ వేదిక ప్రతి సంవత్సరం జులై నెలలో ఎనిమిది రోజులపాటు సమావేశమవుతుంది. ఈ సమావేశాల్లో సభ్యదేశాలు సమర్పించే స్వచ్ఛంద జాతీయసమీక్ష నివేదికలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రగతిపై సమీక్ష, 2030 అజెండా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అమలు చేయడానికి ఈ సమీక్షా నివేదికలు ఎంతో దోహదపడతాయి. ఆయా దేశాల ఆధ్వర్యంలో సమర్పించే ఈ సమీక్షలన్నీ స్వచ్ఛందమైనవే. వివిధ దేశాలు తమ అనుభవాలను, విజయాలను, తాము ఎదుర్కొన్న సవాళ్లను, నేర్చుకున్న పాఠాలను పరస్పరం పంచుకునేందుకు ఈ సమీక్షలు రూపొందిస్తారు. ఏదైనా ఒక దేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయసమీక్షా నివేదిక తయారీ ప్రక్రియ వివిధ వర్గాల భాగస్వామి వేదికగా ఉపయోగపడుతుంది. భారతదేశం తన తొలి నివేదిక 2017లో సమర్పించింది. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2022 లేదా సస్టయినబుల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ 2022లో భారతదేశం 121వస్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్‌లో దేశాలు 100కి స్కోర్‌తో ర్యాంక్ చేయబడ్డాయి. భారతదేశం స్కోర్ 60.03 గత సంవత్సరం భారతదేశం ర్యాంక్ 117. ఇండెక్స్ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా దేశం మొత్తం పురోగతిని కొలుస్తుంది. ఇండెక్స్‌లో ఫిన్‌లాండ్ అగ్రస్థానంలో ఉంది. దక్షిణాసియా దేశాలలో పూర్తి దిగువన భారత్ చేరింది. పొరుగు దేశం పాకిస్థాన్ మనకంటే ఒక్క ర్యాంకు ముందు ఉన్నది. ఈ ర్యాంకింగ్‌లో మొదటి ఐదు దేశాలు ఫిన్లాండ్, స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, బెల్జియం. ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 ఎజెండాలో భాగంగా సెప్టెంబర్ 2015లో యుఎన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ప్రపంచాన్ని మార్చడానికి 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు పేదరికం వద్దు, శూన్య ఆకలి, మంచిఆరోగ్యం, శ్రేయస్సు, నాణ్యమైన విద్య, స్త్రీపురుష సమానత్వం, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం, సరసమైన, స్వచ్ఛమైన శక్తి, ఆర్థికవృద్ధి, పరిశ్రమ ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, తగ్గిన అసమానతలు, స్థిరమైన నగరాలు, సంఘాలు, బాధ్యతాయుతమైన వినియోగం, ఉత్పత్తి, వాతావరణ చర్య, నీటికింద జీవితం భూమిపై జీవితం, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు, లక్ష్యాన్ని సాధించడానికి భాగస్వామ్యాలు. సుస్థిర అభివృద్ధిపై భారతదేశానికి సంబంధించిన స్వచ్ఛంద జాతీయ సమీక్షను నీతిఆయోగ్ సమర్పించింది. 2022వ సంవత్సరానికి సంబంధించిన ఈ సమీక్షను ఐక్యరాజ్యసమితికి చెందిన ఉన్నతస్థాయి జాతీయ వేదికపై నీతి ఆయోగ్ సమర్పించింది.



సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17లక్ష్యాల సాధనకు తీసుకోవలసిన తదుపరి చర్యలు, సమీక్ష కోసం ఈ సమీక్షను ఆవిష్కరించారు. 2022 జులై 10న మొదలైన ఈ సమావేశం జులై 16వరకూ జరిగింది. ఈ సమావేశంలో 47 సభ్యదేశాలు పాల్గొని తమ సమీక్షా నివేదికలను సమర్పించారు. భారతదేశం రెండవసారి 2020వ సంవత్సరంలో స్వచ్ఛంద జాతీయ సమీక్షా నివేదికను సమర్పించింది. భారత్‌తోపాటు రెండవసారి పాల్గొంటున్న బంగ్లాదేశ్, జార్జియా, కెన్యా, మొరాకో, నేపాల్, నైగర్, నైజీరియా, ఉగాండా వంటి దేశాలతో కలిసి తన సమీక్షా నివేదికను సమర్పించింది. ఈ నివేదిక సమర్పణలో భాగంగా ఒక లఘు చలన చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. రెండవ స్వచ్ఛంద జాతీయ సమీక్ష నివేదికలో పొందుపరిచే అంశాలతో ఈ లఘుచిత్రాన్ని రూపొందించారు. సమావేశం ప్రారంభంలో నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కొవిడ్ వైరస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోరాటం సాగిస్తున్న అన్నిదేశాలకు తాము సంఘీభావం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి విసిరిన సవాలును ఎదుర్కొనేందుకు ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద భారత్ చేపట్టిన కార్యక్రమంలో కీలక అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ నివేదిక రూపకల్పనలో స్థానిక పరిపాలన సంస్థలు, నీతి ఆయోగ్ ప్రమేయం కల్పించింది. పౌర సమాజ సంఘాలు, స్థానిక సంఘాలు, ప్రైవేట్‌రంగం ప్రతినిధులు, దయనీయమైన స్థితిలో ఉన్న పేదవర్గాలకు కూడా ప్రమేయం కల్పించారు. ఈ ప్రక్రియలో భాగంగా భారత్‌లోని ఐక్యరాజ్యసమితి సంస్థ ప్రతినిధులకు, పౌరసమాజ సంస్థలకు నీతి ఆయోగ్ భాగస్వామ్యం కల్పించింది. మన నేతల మాటల్లో అభివృద్ధి ఎప్పుడూ ఆకాశానికి పరుగులు తీస్తూనే ఉంటుంది. కానీ సగానికిపైగా దేశం అర్ధాకలితో అలమటిస్తూ ఉంటుంది. మన వార్షికాదాయం పెరుగుదల ప్రపంచ దేశాలను అబ్బురపరుస్తూ ఉంటుంది. అయినా దేశంలోయువతకు ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షల ఊరిస్తూనే ఉంటాయి. మన జిడిపి, సెన్సెక్స్ వృద్ధిరేట్లు అంతకంతకూ పెరుగుతూనే ఉంటాయి. అంతకుమించిన వేగంతో అసమానతలూ, ఆకలిచావులూ వృద్ధి చెందుతుంటాయి. వాపును చూసి బలమనుకునే పరిస్థితికి తెచ్చారు. మన ప్రభుత్వాలు ప్రజాసంక్షేమానికి లెక్కకు మించిన కొత్త కొత్త పథకాలెన్నో ప్రకటిస్తూనే ఉంటాయి. కానీ అవన్నీ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వికటిస్తూనే ఉన్నాయి. ప్రజల భద్రతకు కట్టుదిట్టమైన చట్టాలెన్నోఉంటాయి. అయినా దేశం నిండా హత్యలు, లైంగిక దాడులు నిత్యం జరుగుతూనే ఉంటాయి. పాలకులంతా అవినీతినిర్మూలనకు నిరంతరం దీక్ష బూనుతూనే ఉంటారు. కానీ వారే రోజుకొకరు అవినీతి ఊబిలో కంపుగొడుతుంటారు. ఇటువంటి స్థితిలో అభివృద్ధి అంటే ఏమిటో అర్థంగాక 75ఏళ్లుగా సామాన్య భారతమంతా సతమతమవుతూనే ఉంది. ●

# ప్రజావాక్కు

## అవినీతికి కళ్లెం వేయాలి

సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తెలిపే చిర, చర ఆస్తుల వివరాలకు, వాస్తవ వివరాలకు అసలు పొంతన ఉండటంలేదు. రెండు, మూడు సార్లు ఎమ్మెల్యే ఎంపిగా గెలిచిన నాయకులు వేలకోట్ల ఆస్తులు వ్యాపారాలు ఉన్న నామపత్రాల్లో మాత్రం కేవలం లక్షల్లో మాత్రమే ఆస్తులు ఉన్నాయి అని చూపిస్తున్నారు. అధికారులువీటినిగుడ్డిగా నమోదు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేయడమే. ఎన్నికల నామినేషన్ సమయంలో వెల్లడించని ఆస్తులను ఆదాయ పన్ను అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాతే అభ్యర్థిత్వం ఖరారు చేయాలి. ప్రతీఅభ్యర్థి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఆస్తులవివరాలు పరిశీలించాలి. గెలిచిన ప్రతీ నాయకుని ఆస్తులు వివరాలు నమోదు చేసి పదవీ కాలం తరువాత ఎంతమేరకు ఆస్తులు పెరిగాయి అన్నది కూడా ప్రభుత్వ పరిశీలనలోఉండాలి. ఎన్నికల్లో గెలిచి అవినీతి ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులను శాశ్వతంగా ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించాలి.

-సాలీనా రామారావు, హైదరాబాద్

## ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకుభూమిని కలుషితం చేయడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తులవినియోగమేనని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. సినిమా హాళ్లల్లో కూడా ఇదేరకపు బోర్డులు కన్పిస్తున్నాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడకూడదు. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు. కరోనా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులపైనే తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## నేతలు ఆదర్శంగా ఉండాలి

ఇటీవలి కాలంలో ప్రజాజీవనంలో ఉన్న కొంత మంది నేతల వ్యవహారశైలి చాలాఎబ్బెట్టుగా ఉంటోంది. నాకు కోడిపందాలు అలవాటు, నాకు క్యాసినో అలవాటు, నాకు పేకాట ఇష్టం, నాకు క్రికెట్ బెట్టింగ్‌లు వ్యసనం అంటూ నర్మగర్భంగా చెబుతున్నారు. ఈ క్రీడలు, పదాలు చట్టవిరుద్ధం. మనం వీటికి దూరంగా ఉండాలి అన్న స్పృహ కూడా లేకుండాపోవడం విచారకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నాగరికత లేని నగర జీవితాలు

చరిత్రలో నాగరికత మారుపేరు భారతదేశం అని చరిత్రకారులు చెప్పేవారు. ఇందుకుఉదాహరణహరప్ప, మజుందారోలో దొరికిన కట్టడాలు, భారతదేశం మంచి నాగరికత కూడుకున్నది. కానీ నేడునగరాల్లో నివసిస్తున్న వారుకేవలం ఆదాయమే పరమావధిగా ఆలోచించడంజరుగుతుంది. విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి కుటుంబ బంధం మరిచి నగర ప్రజలు తమ ఉనికిని మరచి ప్రవర్తించడం చూస్తే దేశం ఎటువైపు పోతుందో తెలియని పరిస్థితి. పిల్లలు ఇంగ్లీష్‌లో మాట్లాడితే గొప్ప, మాతృభాషలోమాట్లాడితే నామోషీగా ప్రవర్తిస్తున్నారు. డబ్బు, హోదాను చూసిమాత్రమే స్నేహ, బంధుసంబంధాలు పెరుగుతున్నాయి. మానవ సంబంధాలను ప్రాధాన్యత ఇవ్వడం మరచిపోతున్నారు. కార్పొరేట్ స్కూల్, కాలేజ్‌లలో చదివిన పిల్లలు నాగరికులుఅని భ్రమించే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వాలు ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

ఇటీవలి కాలంలో రాజకీయనేతలు అయిన దానికి కాని దానికి కులాల ప్రస్తావన తీసుకువస్తున్నారు. ఈ కులాల కుంపట్లు ఎంతవరకు వచ్చాయంటే సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి పరస్పర కుల దూషణలతో సందేశాలను పంపడం, ఇందుకు కొంతమంది సినిమాహీరోల అభిమానులుగా నటిస్తూ కులభావజాలంతో రెచ్చగొట్టే సందేశాలు పంపించడం ఓ వికృత క్రీడగా మార్చారు. ఈ కులజాడ్యాన్ని రాజకీయ పార్టీలకు ఆపాదించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వారిని కొన్ని రాజకీయ పార్టీలు కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకుని సేవలు పొందుతున్నాయి. ఈ పరంపరలో నేతలు అభివృద్ధి అంశాన్ని అటకెక్కించి కులాల అంశాన్ని ఎగదోస్తున్నారు. ఇలాంటి పోకడలు సమాజానికి చాలా హానికరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్ ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టిలు వేయించుకుని ప్రతీ నెలా చిటీ డబ్బులు తీసుకుని చిటీ పూర్తి అయిన తర్వాత కూడా చిటీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారునరకయాతనపడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## అదృశ్య వనరుల నుంచి పార్టీలకు

# విరాళాలు రూ.15,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** జాతీయ రాజకీయ పార్టీలు అదృశ్య వనరులనుంచి సుమారు 15,077.97 కోట్లరూపాయలు విరాళాలుగా సేకరించాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 2004:05 సంవత్సరం నుంచి 2020:21 సంవత్సరం వరకూ అదృశ్య వనరులనుంచి ఈనిధులు అందినట్లు ఎడిఆర్ వివరించింది. జాతీయ , ప్రాంతీయ పార్టీలకు 2020:21 సంవత్సరంలోనే 690.67 కోట్లు విరాళాలుగా అందినట్లు తేలింది. ఎనిమిది జాతీయ పార్టీలు, 27 ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాలను మాత్రమే విశ్లేషించినటున లెడిఆర్ వివరించింది. భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఎం, ఎన్‌సిపి, బిఎస్‌పి, సిపిఐ, ఎన్‌పిఇపి పార్టీలకు అందిన ఈ అదృశ్య నిధులపై అంచనాలువేసారు. ఇకప్రాంతీయ పార్టీలపరంగా చూస్తే ఆప్, ఎజిపి, ఎఐఎడిఎంకె, ఎఐఎఫ్‌బి, ఎఐఎంఐఎం, ఎఐయుడిఎఫ్, బిజెడి, సిపిఐఎంఎల్, డిఎండికె, డిఎంకె, జిఎఫ్‌పి, జెడిఎస్, జెడియు, జెఎంఎం, కెసిఎం, ఎంఎన్ఎస్, ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్, పిఎంకె, ఆర్ఎల్‌డి, ఎస్ఎడి, ఎస్‌డిఎఫ్, శివసేన, ఎస్‌కెఎం, టిడిపి, టిఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు అందిన అదృశ్య విరాళాలను కూడా ఎడిఆర్ వివరించింది. ఆదాయపు పన్ను రిటర్నులను రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి అందించాయి. వీటి ఆధారంగానే అధ్యయనంచేసినట్లు ఎడిఆర్ తెలిపింది. మొత్తంగా జాతీయ పార్టీలు 15,077.97 కోట్లు గుర్తుతెలియని గుప్త వనరులనుంచి సాధించినట్లు ఎడిఆర్ వివరించింది. 20:21లో ఎనిమిది జాతీయ పార్టీలు 426.74 కోట్ల నిధులను గుప్తనిధులుగా రాబట్టాయి. ఇక 27 ప్రాంతీయ పార్టీలు సమిష్టిగా 263.928 కోట్లరూపాయలు వసూలుచేసినట్లు తేలింది. కాంగ్రెస్ పార్టీకి 178.72 కోట్ల నిధులు వస్తే ఈ ఒక్క ఏడాదిలోనే మొత్తం అన్ని పార్టీలకు 426.72 కోట్లు గుప్తనిధులుగా వచ్చాయి. బిజెపి తనకు 100.502 కోట్లరూపాయలు వచ్చాయని తెలిపింది. ఐదు టాప్ ప్రాంతీయ పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ 96.2507 కోట్లు, డిఎంకె 80.02 కోట్లు, బిజెడి 67 కోట్లు, ఎంఎన్ఎస్ 5.773 కోట్లు, ఆప్ 5.4 కోట్లు అదృశ్యవనరులనుంచి నిధులు వచ్చినట్లు తెలిపాయి. ఇక ఎన్నికల బాండ్లపరంగా 47.06శాతం నిధులు అంటే 690.67 కోట్లు వచ్చినట్లు తేలింది. కాంగ్రెస్, ఎన్‌సిపి సమిష్టిగా కూపన్ల విక్రయం ద్వారా 4261.83 కోట్లు రాబట్టినట్లు తేలింది. ఏడు రాజకీయ పార్టీలపరంగా ఆడిట్, విరాళాల నివేదికల్లో కొంతమేర లోపాలున్నాయి. ఆ పార్టీలు ఎఐటిసి, సిపిఐ, ఆప్, ఎస్ఎడి, కెసిఎం, ఎఐఎఫ్‌బి, ఎఐయుడిఎఫ్‌పార్టీలున్నట్లు ఎడిఆర్ వివరించింది.

ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక విశ్లేషణ

## సిజెఐ వీడ్కోలు సభలో

# దుష్యంత్‌దవే భావోద్వేగం



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** సిజెఐ ఎన్వీ రమణ వీడ్కోలు సభలో సీనియర్ లాయర్ దుష్యంత్ దవే భావోద్వేగానికి గురయ్యారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పార్లమెంట్ మధ్య పరిధులు, సమతౌల్యాన్ని సిజెఐ బాగా ధైర్యంగా పాటించారని దవే అభివర్ణించారు. వెంకట రమణను ఆయన ప్రజా న్యాయమూర్తిగా అభివర్ణించారు. హక్కులు, రాజ్యాంగాన్ని ఆయన నిల బెట్టారని పేర్కొన్నారు. దవే మాట్లాడుతూ, నేను ఈ దేశంలో చాలా మంది తరపున మాట్లాడుతున్నా, మీరు వారి కోసం నిలబడ్డారు. మీరు రాజ్యాంగం, హక్కుల పక్షాల నిలిచారు. మీరు తొలుత బాధ్యతలు స్వీకరించిన సమయంలో కొంత సందేహించాం. ఇప్పుడు చెబుతున్నా, మీరు మా అంచనాలకు మించి రాణించారు. మీరు న్యాయ, కార్యవర్గ, పార్లమెంట్‌ల మధ్య పరిధులు, సమతౌల్యాన్ని బాగా పాటించారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ మాట్లాడుతూ సముద్రం ప్రశాంతంగా ఉంటేనే నౌక కదిలేది. మనం ప్రస్తుతం క్లిష్టపరిస్థితుల్లో జీవిస్తున్నాం. ఇలాంటప్పుడు నౌక కదలడం కష్టం క్లిష్ట సమయాల్లో కూడా సమతౌల్యత పాటించిన వ్యక్తిగా మిమ్మల్ని న్యాయస్థానం గుర్తుంచుకొంటుంది. మీరు కోర్టు గౌరవాన్ని, చిత్తశుద్ధిని కొనసాగించారు. అదే ప్రభుత్వంతో సమాధానాలు చెప్పించింది అని సిబల్ అన్నారు.

## ప్రార్థనలకు వెళ్లకుండా హురియత్ చైర్మన్ అడ్డగింత

**శ్రీనగర్,ఆగస్టు 26:** కాశ్మీర్ మతపెద్ద హురియత్ చైర్మన్ మీర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను జామామసీదులో ప్రార్థనలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించ లేదు. శుక్రవారం ఆయన తన ఇంటి నుంచి బయలుదేరుతుండగా పోలీసులు ఆయన్ను అడ్డగించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయన స్వేచ్ఛాజీవి అని ప్రకటించిన తర్వాత కూడా తనను అడ్డుకున్నారని మీర్వాయిజ్ ఆరోపించారు. జామియా మసీదుకు తాను 12.40 గంటలకు బయలు దేరానని, కేవలం తాను నమాజ్ కోసమే బయలుదేరినా పోలీసులు తన ఇంటిబయటనే నిలిపివేసారని, లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటనను వారికి చెప్పినా వారు సమ్మతించలేదని అన్నారు. మీర్వాయిజ్‌ను అదుపులోకి తీసుకోలేదని, గతంలో ఆయన తండ్రిని హత్యచేసారని అందువల్లనే ఆయన ఇంటిచుట్టూ సెక్యూరిటీని ఏర్పాటుచేసి ఆయనకు రక్షణ కల్పించామన్నారు. ఆయన ఏంచేయాలనుకున్నా ఆయనేనిర్ణయించుకోవాలని, ఆయన్ను గృహనిర్బంధంలో ఉంచలేదని, లేదా పోలీసులు అదుపు లోకి తీసుకోలేదని ప్రకటించారు. ఈ ప్రకటనతో మీర్వాయిజ్ తాను శుక్రవారం నమాజ్‌ప్రార్థనలకు హాజరవు తానని 370వ అధికరణం రద్దు తర్వాత మొట్టమొదటిసారి జామియా మసీదుకు వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే పోలీసులు అడ్డుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని, తన ప్రసంగం వినేందుకు వచ్చిన ఆరాధకులకు కూడా ఈ విధానంవల్ల ఎంతో అసౌకర్యం కలిగిందన్నారు. అలాగే జామియా మసీదుచుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. టూవీలర్లను కూడా అటుగా వెళ్లనీయలేదు. మసీదుకు దారితీసే అన్ని రోట్లలోను మొబైల్ బంకర్లు ఏర్పాటు చేసారు. మసీదులోపల శుక్రవారం ప్రార్థనలు మాత్రం అనుమతించారు. మీర్వాయిజ్‌ను గడచిన మూడేళ్లుగా శ్రీనగర్ లోని ఆయన ఇంటికే పరిమితంచేసారు. తనను స్వేచ్ఛా జీవిగా ప్రకటించినందున తాను తన సహచరులు, పార్టీ ప్రతినిదులను కలుసుకుని వారితో చర్చలు జరపదలిచినట్లు ఆయన పేర్కొనన్నప్పటికీ పోలీసులు అనుమతించలేదు.



## డీఆర్డీవో నూతన చైర్మన్‌గా సమీర్ వి కామత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) నూతన చైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి కామత్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు డీఆర్డీవో చైర్మన్‌గా జి.సతీశ్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. సతీశ్ రెడ్డి స్థానంలో డీఆర్డీవో అధిపతిగా సమీర్ వి కామత్ శుక్రవారం బాధ్యతలు అందుకున్నారు. కొంతకాలంగా డీఆర్డీవో పనితీరు పట్ల కేంద్రం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రముఖ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన సమీర్ వి కామత్‌ను ఏరికోరి నియమించినట్లు భావిస్తున్నారు. 59యేళ్ల సతీశ్ రెడ్డి నాలుగేళ్ల పదవీకాలంలో శుక్రవారంతో ముగిసింది. సతీశ్ రెడ్డిని కేంద్ర రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వైజర్‌గా నియమించారు. ఇక సమీర్ వి కామత్ ప్రస్తుతం విశాఖపట్నంలో డీఆర్డీవోకు చెందిన నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్‌గా భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శిగా వ్యవహ రిస్తున్నారు. ఆయన 1985లో ఐఐటి ఖరగ్ పూర్ నుంచి మెటలర్జికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు.. 1988లో అమెరికాలోని ఓహియో స్టేట్ యూనివర్సిటీ నుంచి మెటీరియల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేశారు. ఆయన తొలుత డీఆర్డీవో హైదరాబాద్ విభాగంలో సి క్లాస్ సైంటిస్టుగా ప్రస్థానం ప్రారంభించారు 2013లో ఆయనకు హెచ్ క్లాస్ శాస్త్రవేత్తగా పదోన్నతి లభించింది. పదార్థాల యాంత్రిక ప్రవర్తన అంశంలో ఆయన నిపుణుడిగా పేరుగాంచారు.

# ప్రపంచదేశాల్లో 60.45 కోట్లకు చేరిన కరోనా కేసులు

## 64.83 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,547 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 832 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 60.45 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 64.83 లక్షలమంది చనిపోయారు. మరో 43,657 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.93 కోట్లకు చేరుకోగా మరో 1.86 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.07 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 18.99 లక్షలమంది చనిపోయారు. మరో 9337 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.41 కోట్లకుపైగా చేరుకోగా మరో 47.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.37 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.20 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.18 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.63 లక్షలమంది చనిపోయారు. మరో 13,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 74.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.34 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,558 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,342 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.21 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 19,114 మంది చనిపోయారు. మొత్తంగాచూస్తే ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి మళ్లీ చాపకిందనీరులా విస్తరిస్తున్నట్లు ఆదేశాల్లో నమోదవుతున్న కేసులు స్పష్టంచేస్తున్నాయి.

## ప్రమాదంలో 3.3 కోట్ల మంది పాస్‌వర్డ్‌లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు26:** ప్రపంచవ్యాప్తంగా 3.3 కోట్ల మంది వినియోగించే పాస్‌వర్డ్ మేనేజర్ 'లాస్ట్‌పాస్' సోర్స్ కోడ్ ఇటీవల హ్యాక్ అయింది. ఈ విషయాన్ని ఆ సంస్థ స్వయంగా ప్రకటించింది. ఓ హ్యాకర్ తమ సిస్టమ్స్‌లోకి చొరబడి సోర్స్ కోడ్, ప్రాపర్టీ ఇన్ఫర్మేషన్‌ను తస్కరించినట్లు పేర్కొంది. కాకపోతే కస్టమర్స్ ఎన్‌క్రిప్టెడ్ పాస్‌వర్డ్ వాలెట్లను మాత్రం హ్యాకర్ అపహరించలేదని తాము భావిస్తున్నట్లు కంపెనీ బ్లాగ్‌లో వెల్లడించింది. సదరు హ్యాకర్ ఓ డెవలపర్ ఖాతా నుంచి డెవలపింగ్ విభాగంలోకి చొరబడ్డాడు. అక్కడ కొన్ని విభాగాల్లోకి యాక్సెస్ సాధించాడు. దీంతో సోర్స్‌కోడ్‌లో కొంత భాగం, టెక్నికల్ ఇన్ఫర్మేషన్ హ్యాకర్ పాలైనట్లు కంపెనీ పేర్కొంది. తాము హ్యాకింగ్‌ను అడ్డుకునే చర్యలు చేపట్టామని వెల్లడించింది. ఇందుకు ఓ సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ సంస్థను నియమించుకొన్నట్లు తెలిపింది. తమ ఉత్పత్తులు సాధ్యారణం గానే పనిచేస్తాయని పేర్కొంది. మరోవైపు వినియోగదారులు పాస్‌వర్డ్‌ల భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోర్స్‌కోడ్ ద్వారా హ్యాకర్ వినియోగదారుల పాస్‌వర్డ్‌లను తెలుసుకోగలుగుతాడని పేర్కొంటున్నారు.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ టి.ఎస్.లిమిటెడ్**
**ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్**
టెండరు ప్రకటన.04/2022-23 (పత్రికా ప్రకటన)

బంజారాహిల్స్ డివిజన్‌లో 1) సిటీ స్టోర్స్ వద్ద సామాగ్రి లోడింగ్ మరియు అన్‌లోడింగ్. 2) CBD బంజారాహిల్స్ వద్ద UG కేబుల్‌తో ప్రస్తుతం వున్న OH లైన్ మార్పు. 3) బంజారాహిల్స్ డివిజన్‌లో పలు కార్యాలయాలకు 20 లీటర్ల క్యాన్‌ల ప్యాకేజ్ త్రాగునీటి ఏర్పాటు పనులకు అనుభవం వున్న వివిధ కాంట్రాక్టర్లు/సరఫరాదారుల నుండి TSSPDCL టెండర్లు పొందే ఉద్దేశ్యంతో ఆహ్వానిస్తోంది. తదుపరి వివరాలకు, www.tssouthernpower.com ను దర్శించండి.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్.

DIPR.No.6086-PP/CL/Advt/1/2022-23 తేదీ: 26.08.2022


# ఢిల్లీ అభివృద్ధి పనులను కేంద్రం జీర్ణించుకోలేకపోతోంది: సిసోడియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఢిల్లీలో శుక్రవారం ఒకరోజు ప్రత్యేక సమావేశమైన అసెంబ్లీలో వివాదాస్పదమైన ఢిల్లీ ఎక్సైజ్ విధానంపై ఆప్, బిజెపి ఎమ్మెల్యేలు ఒకరినొకరు నిందించుకుంటూ నినాదాలు చేశారు. దాంతో డిప్యూటీ స్పీకర్ రాఖీ బిర్లా ప్రతిపక్షనేతలను బయటకు పంపాలని సెక్యూరిటీ మార్షల్‌ను ఆదేశించారు. ఎక్సైజ్, ఎడ్యుకేషన్, ఫైనాన్స్ శాఖలను నిర్వహిస్తున్న ఆప్ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇంటిపై సిబిఐ దాడులు నిర్వహించింది. తనిఖీల్లో సిబిఐ సిసోడియాకు వ్యతిరేకంగా ఏమీ నిరూపించలేకపోయింది. బిజెపియేతర రాష్ట్రాల్లో సిబిఐ దాడులు చేయిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సీరియల్ కిల్లర్‌గా వ్యవహరిస్తున్నదని ఆప్‌తో పాటు ఇతర పార్టీలు కూడా అంటున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున మనీష్ సిసోడియా తన కుటుంబంతో పాటు ఆలయానికి వెళ్లే సందర్భంలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు ఆయన నివాసానికి చేరుకుందని సిసోడియా తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న తీరును ఇతర దేశాలు ప్రశంసిస్తున్నాయన్నారు.

తాను అక్రమంగా చేసిందేమీ లేదని, అయినా బిజెపి ప్రభుత్వం తన ఇంటిలో సిబిఐ సోదాలు నిర్వహించేందుకు పురమాయించిందని, తన ఇంటిలో ఒకటి కాదు వెయ్యిసార్లు సోదాలు నిర్వహించినా ఏమీ దొరకదని సిసోడియా ఎద్దేవా చేశారు. 14 గంటలపాటు సోదాలు నిర్వహించిన సిబిఐ తన బట్టలు, తన పిల్లల బట్టలు, పడక మంచాలు వంటి వాటిలో కూడా తనిఖీలు నిర్వహించిందని అయినా అవినీతికి సంబంధించి ఒక చిన్న ఆధారం కూడా పట్టుకోలేక పోయిందన్నారు. జన్మాష్టమి సెలవు దినం అయినా సిబిఐ సెక్రటేరియట్‌లోని నా కార్యాలయంలో సోదాలు చేసింది. ఢిల్లీ విద్యాభివృద్ధికి పనిచేస్తున్న నేను ఆ పనికి చేస్తున్నందుకు అవమానంగా భావించాలా అంటూ సిసోడియా వాపోయారు. జాతీయ రాజధానిలో విద్యాశాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రపంచం ప్రశంసిస్తున్నది. ఈ విషయాన్ని కేంద్రంలోని బిజెపి జీర్ణించుకోలేక పోతున్నదన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం అభద్రతకు లోనవుతుందన్నారు. ఎక్సైజ్ విధానంపై తనపై వస్తున్న అభియోగాలకు చాలా కాలం బాధపడాల్సి వస్తుందని కొన్ని రోజుల కొంత మంది అన్నారన్నారు. అటువంటి వాటికి నేను కాని ముఖ్యమంత్రి కాని భయపడేది లేదని ఆ వ్యాఖ్యలను ఖండించినట్లు సిసోడియా పేర్కొన్నారు. అంతేగాక నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవులు చేపట్టేందుకు కాదు, కేవలం ప్రజలకు మంచి పనులు చేయడం కోసమే వచ్చానంటూ సిసోడియా స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశం బహిష్కృత ప్రతిపక్ష బిజెపి సభ్యులు సిసోడియాను కేబినెట్ నుంచి పంపించి వేయాలని అసెంబ్లీ వెలుపల ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.




BAJAJ FINSERV

**బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL")**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

సంబంధిత మరియు సాధారణ ప్రజానీకానికి BFL ఇక్కడ తెలియచేయునది ఏమనగా గోల్డ్ లోన్ పొందే సమయంలో కస్టమర్లు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందచేసిన బంగారు ఆభరణాలు, ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాల్లో ఉన్నవి "ఉన్నవి ఉన్నట్లుగా మరియు యథాతథంగా" ఈ క్రింది వేదికలో ఉదయం 10:00 గంటలకు వేలం వేయబడతాయి. ఈ క్రింద పేర్కొనబడిన లోన్ ఖాతాల్లో కస్టమర్లు లోన్ మొత్తాన్ని చెల్లించకపోవడం వలన లేదా నోటీసుల్ని పునరావృతం చేస్తున్నా కూడా కావల్సిన సెక్యూరిటీ డిపాజిట్ కేటాయించడంలో విఫలమైనందున ఈ మేరకు చర్య తీసుకోవడమైంది. వేలం వేసే రోజు నగదు రూపంలో బిడ్డర్స్ రూ.25,000 ధరావతు డిపాజిట్ చేయవలసిందిగా అభ్యర్థించడమైంది. బిడ్డర్స్ తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ కార్డ్‌ల్ని వేలం వేసే వేదిక వద్దకు తీసుకురావాలి. వేదిక మరియు వేలం తేదీలో మార్పు ఏదైనా ఉంటే, వేలం కేంద్రం వద్ద ప్రదర్శించబడతాయి. ఈ క్రింది వెబ్ లింక్ https://www.bajajfinserv.in/gold-loan-terms-and-condition-new-1.pdf?clgProductId=1614300951ని సందర్శించడం ద్వారా ఈ వేలం ప్రకటనకు సంబంధించిన పూర్తి నియమాలు మరియు షరతుల్ని ("టీఅండ్‌సీలు") దయ చేసి చదవండి. మీ బిడ్ సమర్పణ పేర్కొనబడిన నియమాలు మరియు షరతుల్ని ఆమోదించినట్లుగా భావించబడుతుంది. పబ్లిక్ వేలం (ఆక్షన్) సేల్ లేనప్పుడు/ఫెయిల్ అయినప్పుడు/రద్దయినప్పుడు, BFL, బారోయర్ (ర్ల) (అప్పు తీసుకునే వారి) సూచన మేరకు, తాకట్టు పెట్టిన (ప్లెడ్జ్) నగలను ప్రయివేటు సేల్ ద్వారా విక్రయించే హక్కుని కూడా కలిగి ఉండగలదు.

ఆదిలాబాద్ (15-09-22): PV97GOL2720210, 2737035, 2838250, 2842678, 2844567, 2858082, 2858784, 2886677, 2895142, 2899414, 2909045, 2909270; ఆర్మూర్ జిఎల్(15-09-22): PB56GOL2699498, 2703058, 2737429, 2763229, 2800997, 2834004, 2838281, 2849974, 2850533, 2862228, 2874037, 2907429; బాన్సువాడ (15-09-22): P55MGOL2819362; భోధన్ (15-09-22): P90HGOL2691397, 2695714, 2702179, 2730648, 2733015, 2810435, 2814845, 2829287, 2829649, 2838331, 2838452, 2838696, 2859541, 2867731, 2872099, 2878869, 2901811, 2902757, 2915539, 2916236; భోంగీర్ (15-09-22): P93HGOL2866126, 2900358; భూపాలపల్లి (16-09-22): PZ34GOL2691373, 2811221, 2816167, 2853065, 2858233, 2871838, 2905702, 2909444, 2914513; చౌటుప్పల్ (16-09-22): P56MGOL2901428; గద్వాల్ (16-09-22): P4J7GOL2838465, 2924661; గజ్వేల్ (16-09-22): P99CGOL2837965, 2839418, 2850163, 2864524, 2891199, 2902959, 2916677; హుస్నాబాద్ (17-09-22): P59MGOL2901383; జగిత్యాల్ (17-09-22): PU61GOL2816122; జమ్మికుంట (17-09-22): P6V1GOL2867669; జనగాం (17-09-22): PZ29GOL2779836; కామరెడ్డి జిఎల్ (17-09-22): P86QGOL2716506, 2741526, 2742015, 2794553, 2814161, 2819522, 2820886, 2824784, 2844868, 2850474, 2858373, 2864916, 2866867, 2867829, 2872865, 2890149, 2904931, 2907193, 2907445, 2915167, 2923035, 2923666, 2925207; కరీంనగర్ (19-09-22): P565GOL2720870, 2919206; ఖమ్మం (19-09-22): P546GOL2721648, 2799644, 2819791, 2844292, 2874250, 2911686, 2918163, 2923059, 2923522; ఖమ్మం జిఎల్ (19-09-22): PB54GOL2703725, 2746119, 2809819, 2868086, 2871428, 2875104, 2881629, 2892371; మధిర (19-09-22): P6K8GOL2900105; మహబూబ్‌నగర్ (20-09-22): P551GOL2691729, 2807785, 2815348; మంచిర్యాల (20-09-22): P544GOL2815814, 2843074, 2845787, 2901098, 2919384, 2919433; మణుగూరు (20-09-22): P21QGOL2839855; మెదక్ టిఎల్ (20-09-22): P92HGOL2760584, 2843433, 2891100; మిర్యాలగూడ (20-09-22): P7B7GOL2862639; నాగర్‌కర్నూల్ (20-09-22): P21DGOL2725411, 2731108, 2839251; నల్గొండ (20-09-22): P558GOL2889896; నర్సంపేట (20-09-22): P23DGOL2702228, 2733130, 2813152, 2867076, 2900784, 2922969; నిజామాబాద్ (21-09-22): P561GOL2829236, 2852813, 2853331, 2863613, 2890350, 2890698, 2899932, 2913544, 2913576, 2918438; నిజామాబాద్ జిఎల్ (21-09-22): PB94GOL2789601, 2809767, 2850248, 2902096, 2911711, 2913987, 2920598; పెద్దపల్లె (21-09-22): PZ33GOL2853242; రామగుండం (22-09-22): P6W4GOL2699317, 2702513, 2770203, 2775663, 2863758, 2879790; సదాశివపేట (22-09-22): P91HGOL2720494, 2741737, 2863407, 2868418; షాద్‌నగర్ (22-09-22): P22DGOL2691400, 2692190, 2745049, 2807885, 2828446; సంగారెడ్డి (22-09-22): P4D3GOL2692195, 2749903, 2767264, 2784904, 2791360, 2809260, 2820985, 2834180, 2839601, 2850736, 2859853, 2868454, 2872496, 2895607, 2911945, 2911999, 2920548; సత్తుపల్లి (22-09-22): P94HGOL2689394, 2724356, 2729524, 2761732, 2768054, 2806904, 2830415, 2835122, 2848430, 2849367, 2853007, 2896426, 2899723, 2901929, 2904677, 2904832, 2919362; సిద్దిపేట (23-09-22): PU57GOL2859854, 2895727; వనపర్తి (24-09-22): PU55GOL2874582, 2901261, 2922961; వరంగల్ (24-09-22): P592GOL2789120, 2793672, 2904709; వరంగల్ జిఎల్ (24-09-22): P04IGOL2752505, 2761519, 2762718, 2855673, 2873025; వరంగల్ జిఎల్ రెండు (24-09-22): PB55GOL2772308, 2844301, 2918561; యెల్లందు (24-09-22): P20QGOL2809867, 2809950, 2816114, 2835254

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# త్రిసభ్యధర్మాసనానికి 'ఉచితాల' విచారణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26 :** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలుచేసే ఉచిత తాయిలాల వాగ్దానాలను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ శుక్రవారం మరో త్రిసభ్య ధర్మాసనానికి రిఫర్‌చేసారు. న్యాయమూర్తులు సూర్యకాంత్, హిమాకోహ్లిలతో కూడిన సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం ఎన్నికల ప్రజాస్వామ్యంలో నిజమైన అధికారం ఓటర్లదేనని పేర్కొన్నది. ఓటర్లు, పార్టీలు అభ్యర్థులకు న్యాయనిర్ణేతగా ఉంటారనేది కాదనలేని విషయమని తెలిపింది. వసూలుచెల్లింపుదారుల నిధులను ఉపయోగించి అందించే ఉచితాలు పార్టీలప్రజాదరణను పెంచే లక్ష్యంతో రాష్ట్రానికి ఉచితాలు అందించలేని పరిస్థితిని సృష్టించవచ్చని సొలిసిటర్‌జనరల్ భారత ఎన్నికలసంఘం ఇతర పార్టీలుపేర్కొన్నాయి. మేం అన్ని కోణాలనుంచి ఈపరిస్థితిని పరిశీలించామని, అంతిమ నిర్ణయం ఓటర్లచేతుల్లోనే ఉందని పార్టీలపనితీరును వాళ్లే నిర్ణయిస్తారన్నారు. సిజెఐగా తన చివరిపనిరోజున ప్రధాన న్యాయమూర్తి రమణ ఈ తీర్పును వెలువరించారు. ఈ విషయంలో అనేక అంశాలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉందన్నారు. 2013నాటి బాలాజీ తీర్పును ప్రస్తావిస్తూ టివిలు మొదలైనవాటిని పంపిణీచేయడం సంక్షేమచర్య అని అది ఉచితప్రయోజనం కాదని అన్నారు. ఉచితాల విషయాన్ని ఇపుడు మరో త్రిసభ్య ధర్మాసనం పునఃపరిశీలన చేస్తుందని సుప్రీం బెంచ్ వెల్లడించింది. ముందు రోజు ఈ పిటిషన్ విచారణ సందర్భంగా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ఉచితాలను వాగ్దానంచేసే ఆచరణకు సంబంధించిన తీవ్రమైన అంశంపై చర్చలు తప్పక జరగాలన్నారు. దానిపై కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు ఏర్పాటుచేయడంలేదని ప్రశ్నించారు. ఉచితాలు ఆర్థిక వ్యవస్థను నాశనం చేయబోతున్నాయని వాటిని నిలిపివేయాలని రాజకీయ పార్టీలమధ్య ఏకగ్రీవ నిర్ణయం వచ్చేంతవరకూ ఇవి ఆగవని కోర్టు వెల్లడించింది.



## పాకిస్థాన్‌లో అత్యవసర పరిస్థితి..

# 937 మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 26:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు పాకిస్థాన్ అతలాకుతలమైపోయింది. ఈ వరద భీభత్సానికి పాకిస్థాన్‌లో దాదాపు 343 మంది చిన్నారులతో సహా సుమారు 937 మంది మృతి చెందారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితి విధించింది. ఈ విపత్తులో దాదాపు 30 మిలియన్ల మందికిపైగా ఆశ్రయం కోల్పోయినట్లు పేర్కొంది. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్ఎండిఎ) ప్రకారం, సింధూ ప్రావిన్స్‌లో ఈ వరదల కారణంగా అత్యధిక సంఖ్యలో చనిపోయారని, సుమారు 306 మందికిపైగా తమ జీవనాన్ని కోల్పోయినట్లు పేర్కొంది. అలాగే బలోచిస్తాన్‌లో 234 మంది, పంజాబ్ ప్రావిన్స్‌లో 165 మంది ఖైబర్ పంక్త్యులలో 185 మంది రికార్డుస్థాయిలో చనిపోయారని వెల్లడించింది. పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌లో 37 మంది, గిల్గిట్-బాల్టిస్థాన్‌లో తొమ్మిది మంది చనిపోయినట్లు పేర్కొంది. అంతే కాకుండా ఆగస్టులో పాకిస్థాన్‌లో 166.8 మి.మీటర్ల వర్షం కురిసిందని, సగటున 48 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఎన్డీఎండిఎ వెల్లడించింది. ఈ అసాధారణ వర్షాలకు దక్షిణ పాకిస్థాన్‌లోని దాదాపు 23 జిల్లాల్లో బాగా ప్రభావితమయ్యాయని పేర్కొంది. వాతావరణ మార్పుల మంత్రి షెర్రీ రెహ్మాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ దేశవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టమని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి చాలా అధ్వాన్యంగా ఉందని చెప్పారు. భారీ వర్షాల కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు దేశంలోని పలు ప్రాంతాల్లో వంతెనలు కొట్టుకుపోయిన, కమ్యూనికేషన్ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. పైగా వేలాది మంది నిరాశ్రయులయ్యారని, తినేందుకు ఆహారం లేక అల్లాడిపోతున్నట్లు చెప్పారు. తమకు అంతర్జాతీయ దాతల సాయం అవసరమని నొక్కి చెప్పారు. ప్రస్తుతం పాక్‌లో ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆశ్రయం, తక్షణ సహాయ చర్యలు ఆవశ్యకత చాలా ఉందని పేర్కొన్నారు.





## కెసిఆర్ లాంటి సిఎం మాకూ ఉంటే బాగుండేది

### వ్యవసాయం,సాగునీటి పరిశీలనకు 25 రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణ రాష్ట్రంలో దండుగన్న వ్యవసాయం సిఎం కెసిఆర్ దార్శనికతతో అనతికాలంలోనే పండుగైన నేపథ్యంలో.... వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,రైతు సంక్షేమ పథకాలు తమకూ కావాలని ఇతర రాష్ట్రాల రైతులు కూడా డిమాండ్ చేస్తున్న పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నదని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.. 75 ఏండ్ల స్వతంత్ర్య భారత దేశ చరిత్రలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక కార్యాచరణను అమలు పరుస్తున్న తెలంగాణ రాష్ట్రం వైపు రైతు ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తున్నది. రైతుబంధు ద్వారా పంట సాయం, రైతు కుటుంబాల్లో భరోసాను నింపే రైతు బీమాతో పాటు, 24 గంటలూ నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం,సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు పుష్కలంగా నీరందించడంతో పాటు,అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ పట్ల దేశ రైతాంగం ఆసక్తిని కనబరుస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణలో జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి, సాగునీటి రంగ అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని దేశ వ్యాప్తంగా 25 రాష్ట్రాల నుంచి బయలుదేరిన రైతు సంఘాల నాయకులు,ప్రతినిధులు హైదరాబాద్ చేరుకున్నారు. వారు క్షేత్ర స్థాయి పర్యటనకు బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడారు.

రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ రైతు బాంధవుడిగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించడానికి మేం తెలంగాణకు వచ్చామని తెలిపారు. ఈ పరిశీలన ద్వారా మా రాష్ట్రాల్లో కూడా తెలంగాణ అమలు చేస్తున్న రైతు సంక్షేమ వ్యవసాయ అభివృద్ధి విధానాల అమలుకు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తామని అన్నారు.

## దక్షిణాదిలో పార్లమెంటు సీట్లు తగ్గే అవకాశం

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** జనాభా నియంత్రణతో సహా అనేక అంశాలలో దక్షిణాది రాష్ట్రాలుమెరుగైన పనితీరును కనబరుస్తున్నాయని మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. తనకున్నర సమాచారం మేరకు డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్ల సంఖ్యను తగ్గించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ అదేకనుక జరిగితే న్యాయాన్ని అపహాస్యం చేసినట్లు అవుతుందన్నారు. దక్షిణాదిలో 1951లో 26.2 శాతం జనాభా ఉంటే 2022 నాటికి 19.8 శాతానికి చేరిందన్నారు. 2026 డీలిమిటేషన్ ప్రక్రియ భారత ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు అని నాయిని అనురాగ్ రెడ్డి అనే ఔత్సాహిక పారిశ్రామికవేత్త తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలు తమ ఉనికిని కోల్పోతాయన్నారు.

## ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాం

### స్త్రీ పేరుతో టోల్‌ఫ్రీ నంబర్‌ను విడుదల చేసిన సునీతరావు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న మహిళలను ఆదుకునేందుకు స్త్రీ పేరుతో టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1800 203 0589 టోల్ ఫ్రీ నెంబర్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలు కాల్ చేస్తే వారికి అత్యవసర సేవలు అందిస్తామని, న్యాయ సలహాలు, వైద్య సలహాలు ప్రదానంగా అందిస్తామని ప్రకటించారు. ఆపదలతో ఉన్న మహిళలు ఈ నెంబరును వినియోగించుకోవాలన్నారు.

## పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో 25వ ఇంటర్ టేబుల్‌టెన్నిస్ టోర్నమెంట్

### ప్రారంభించిన దక్షిణ ప్రాంత ఇడి శ్రీవాత్సవ

**హైదరాబాద్, అగస్టు 26, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన పవర్ స్పోట్స్ కంట్రోల్ బోర్డు, పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 25వ ఇంటర్ సెంట్రల్ పవర్ సెక్టార్ అండ్ టేకింగ్ (సిపిఎస్‌యు) టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు జరుగనున్నాయి. హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ శాస్త్రి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ పోటీలను తొలి రోజు శుక్రవారం నాడు పవర్ గ్రిడ్ దక్షిణ రీజియన్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ నుండి టిటి క్రీడాకారిణి నిచత్ బాను, తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెకె మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ తోపాటు, పవర్ గ్రిడ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన కొండాపూర్ ఎలక్ట్రికల్ లైన్‌మన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** కొండాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న లైన్‌మన్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు చిక్కాడు. సొంత డిపార్టుమెంటులో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వద్దే డబ్బులు డిమాండ్ చేసిన లైన్‌మన్‌ను ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు.



కొండాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎస్.శ్రీనివాసరావు లైన్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ శివకుమార్‌రెడ్డి కొండాపూర్ శ్రీరాంనగర్‌కాలనీ పరిధిలోని ప్లాట్ నెంబరు 405లో ఫ్యానల్ బోర్డు షిఫ్టింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఫ్యానల్ బోర్డు మార్పుతోపాటు కొత్త ఎలక్ట్రికల్ మీటర్ కోసం లైన్‌మన్ శ్రీనివాస్‌ను అధికారులు పురమాయించారు. కాగా ఈ పనుల కోసం శ్రీనివాస్ రూ. 20వేలు లంచం డిమాండ్ చేయగా అడ్వాన్సుగా 5వేలు ఇచ్చి శివకుమార్‌రెడ్డి పనులు చేపట్టాలని లైన్‌మన్‌ను కోరగా మిగిలిన డబ్బులు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఎంతకు లైన్‌మన్ వినకపోవడంతో శివకుమార్‌రెడ్డి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. శివకుమార్‌రెడ్డి నుంచి మిగిలిన 15వేల రూపా యలను శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న సైటు వద్ద తీసుకుంటుండగా లైన్‌మన్ శ్రీనివాస్‌ను ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ డబ్బులను సీజ్ చేసిన ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భారతీయ మాతృ భాషలను కాపాడుకుందాం

### ● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలుగుభాష చాలా సుందరమైన, మధురమైన, ఉత్తమమైనదని, అందుకే తెలుగు మాట్లాడేందుకు ఎంతగానో ప్రయత్ని స్తున్నానని, ముందుముందు మరింత బాగా మాట్లాడు తానని, ఎందుకంటే నేను తెలుగు సోదరిని, తమిళనాడు బిడ్డనని, మనందరమూ కలిసి మన భారతీయ మాతృ భాషలను ప్రోత్సహిస్తూ కాపాడుకుందామని తెలంగాణ రాష్ట్ర గవర్నరు, పుదుచ్చేరి రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నరు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా. తమిళిసై సౌందరరాజన్ పిలుపునిచ్చారు. మాతృభాష పిల్లలకు తల్లిలాంటిదని, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయన పేరిట అవార్డు తెలుగురాష్ట్రేతర ప్రాంతాల్లో తెలుగుభాష, సంస్కృతిని ప్రోత్సహిస్తున్న వారికి ప్రదానం చేయడం సంతోషమన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దేశంలోనే భాషా ప్రాతిపదిక ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాల్లో ప్రముఖమైనదని, విదేశాల్లో ఉన్న వేలాదిమంది పిల్లలకు తెలుగును నేర్పించేందుకు ఎంతో కృషిచేస్తోందని... తమిళనాడులోని చెన్నైలో తెలుగు మాట్లాడేవారు ఎక్కువని, జనాదరణ పొందిన గాయకులు, రచయితలు, సినీ నటీ నటులు, నిర్మాతలు, దర్శకులు, కళాకారులు ఉన్నారని, తమిళనాడులో తెలుగుభాష, సంస్కృతిని పోషించేందుకు ఎంతగానో కృషిచేస్తున్న సి.ఎం.కె.రెడ్డికి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారం ప్రదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శుక్రవారం ఉదయం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. తమిళిసై సౌందరరాజన్ ఆత్మీయ అతిథులు బుద్ధప్రసాద్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, డైరెక్టర్ ఆచార్య వై.రెడ్డిశ్యామల తదితరులతో కలిసి తమిళనాడులో తెలుగుభాష, సంస్కృతిని పోషించేందుకు ఎంతగానో కృషిచేస్తున్న అఖిల భారత తెలుగు సమాఖ్య, చెన్నై అధ్యక్షుడు ప్రొఫెసర్ సి.ఎం.కె.రెడ్డికి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగుభాషా ప్రేమికుడు, గాంధేయవాది, 1977లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిన పెనుతుఫాన్ సమయంలో ఆయన చేసిన ప్రజాసేవలు మరువలేనివని కొనియాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయన పేరిట అవార్డు ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. ముందుగా రిజిస్ట్రార్ భట్టురమేష్ అతిథులకు స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు అధ్యక్షోప న్యాసంలో గవర్నరు డా. తమిళిసై సౌందరరాజన్ తమిళ సంస్కృతితోపాటు తెలుగుభాషా సంస్కృతులపై మక్కువ పెంచుకొని తెలుగుభాషలో మాట్లా డడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అనంతరం పురస్కార స్వీకర్త డా. సి.ఎం.కె.రెడ్డి తన స్పందనలో మాతృభాషను కాపాడుకోలేకపోతే ఆ జాతి మనుగడకే ముప్పు



సంస్కృతి పురస్కారంతో డా. సి.ఎం.కె.రెడ్డిని సత్కరిస్తున్న గవర్నరు తమిళిసై సౌందరరాజన్, కిషన్‌రావు, రమేష్, బుద్ధప్రసాద్ తదితరులు

వాటిల్లుతుందని, భాషా పరిరక్షకులుగా మన సంస్కృతి, భాష, సంప్రదాయాలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలుగు భాషకు విశేష ప్రాధాన్యతనిచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరిట ఏర్పాటు చేసిన సంస్కృతి పురస్కారం స్వీకరించడం ఎన్నటికీ మరువలేనిదని, పురస్కారాన్ని అందించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి బుద్ధ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య వై.రెడ్డిశ్యామల తెలుగు కేంద్రం నిర్వహిస్తున్న కార్యకలాపాలపై నివేదిక సమర్పించగా, డా. విజయ్‌పాల్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మళ్లీ రాష్ట్రంలో కెసిఆరే ముఖ్యమంత్రి

### ● గిరిజన సదస్సులో విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరోకసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరు అంకుటిత దీక్షతో పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బాబయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బంజార గిరిజన సదస్సులో ఆమె మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లి అధికారంలోకి తీసుకురావాలని ఆమె పదేపదేగా గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతాలు, కొండల్లో నివాసం ఉంటున్న గిరిజన తండాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సత్వారమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సత్వారమే గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ,అభివృద్ధి ఫలాలను రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కోట్లాది రూపాయాలు ఖర్చు చేసు_న్నారన్నారు. గిరిజనులకు మాతాండ... మాపాలన.... మాతెలంగాణ రాష్ట్రం అనే నినాదంతో టిఆర్ఎస్ జెండా కింద ప్రత్యార్థి పార్టీలైన బీజేపీకి తగిన గుణపాఠం చెప్పే సమయం అసన్నమైందని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చి తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణ రాకముందు ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు ఉండేదని చెప్పారు. బీజేపీ నాయకులు ప్రజల మధ్యన విద్వేషాలు,మతాకల్లో లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, వీరికి టీఆర్ఎస్ శ్రేణులు తగిన గుణపాఠం నేర్పాలని ఆమె పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలపై నూతనంగా ఏర్పాటు చేసిన కార్యవర్గం సభ్యులు 40మందితో కుడుకుని చర్చించడం జరుగుతుందని, అనంతరం ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తామని గిరిజనులకు తక్షణం అందాల్సి న ఆయా శాఖల ద్వారా నిధులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతామని హామి ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మెన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... బంజార గిరిజనులంటే తనకెంతో ఇష్టమని గిరిజన మహిళలు ధరించే వస్త్రాదరణ వారి సంస్కృతులు, ఆచారాలు ఎంతో ఇష్టమని, గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారక రామావు ఎంతో సహసంతో నూతనంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

# దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రేస్‌ది కీలకపాత్ర

### నెహ్రూ, ఇందిరాగాంధీ చరిత్రలను తిరగరాసే కుట్రలు

**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి కాంగ్రేస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని, దేశానికి దశదిశ చూపించిన నెహ్రూ, ఇందిరాగాంధీల చరిత్రను తిరగరాసే కుట్రుల జరుగుతున్నాయన్నారు. నెహ్రూ దూరదృష్టి వల్లనే భారతదేశం ఇప్పుడు అన్ని రంగాల్లో దూసుకుపోతుందని లౌకిల భావాలతో ఏర్పడ్డ భారతదేశంలో ఇప్పుడు కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తూ మత ఘర్షణలు సృష్టిస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు కాంగ్రేస్ నేతలు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యూత్ కాంగ్రేస్, కిసాన్ కాంగ్రేస్ సంయుక్తగా 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవం దేశాభివృద్ధికి సోపానాలు అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. యూత్ కిసాన్, కాంగ్రేస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, అన్వేష్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ముఖ్యఅతిధులుగా జాతీయ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,మల్లు రవి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు భూములు పంచి భూసంస్కణలు అమల్లోకి తెచ్చిందన్నారు. గణనీయమైన పారిశ్రామిక అభివృద్ధి. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాలను కలుగజేసే అనేక సంస్థలను స్థాపించిదన్నారు. అలాగే పబ్లిక్ రంగ సంస్థల ద్వారా ఉద్యోగకల్పన కూడా చేసిందన్నారు. అయితే కష్టపడి సాధించుకన్న స్వాతంత్ర్యం ఏమేరకు పేదలకు ఉపయోగపడిందనే ప్రశ్న నేడు ఎక్కువగా వినిపిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వేదికలు తగ్గిపోయి ప్రజా స్వామ్య గొంతుకలు మూగబోతున్నాయన్నారు. 2015లో మోదీ నాయ కత్వంలో దేశంలో తిరుగమన మార్పులు వస్తున్నాయని ప్రభుత్వం అప్పుల పాలవుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను, భూములను, ఆస్తులను అమ్ముతుం దన్నారు. చీకటి నిర్ణయాలు పెరిగిన రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నాయని పేర్కొన్నారు.



# పవర్ గ్రిడ్‌కు రూ.3,801 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ యాజమాన్య సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (పిజిసిఐఎల్) తొలి త్రైమాసికంగా ఏకీకృత నికర లాభం 36 శాతం తగ్గి 3,801.19 కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం 10,391.61 కోట్ల రూపాయల నుండి 11,168.54 కోట్ల రూపాయలకు పెరిగినట్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారవర్గాలు తాజాగా వెల్లడించాయి. మొదటి త్రైమాసికంలో పన్నుల తర్వాత లాభం 5,998 కోట్ల రూపాయల ఆస్తులపై ఆదాయం కారణంగా 3,014 కోట్ల రూపాయల మేర అసాధరణమైన అంశంగా చేర్చబడినట్లు అధికారవర్గాలు తెలిపాయి. జూన్ నెల చివరి నాటికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు స్థూల స్థిర ఆస్తులు ఏకీకృత ప్రాతిపదికన 2,64,838 కోట్ల రూపాయలగా ఉన్నాయి. పవర్ గ్రిడ్, దాని అనుబంధ సంస్థల మొత్తం ట్రాన్స్‌మిషన్ ఆస్తులు త్రైమాసికం ముగింపులో 1,72,662 కిలోమీటర్ల మేర ట్రాన్స్‌మిషన్ లైన్లు, 267 సబ్ స్టేషన్లు, 4,85,777 ఎంవిఎ ట్రాన్స్‌ఫర్మేన్ కెపాసిటీగా ఉన్నాయి. అదేవిధంగా అత్యాధునిక నిర్వహణ పద్ధతులు, ఆటోమేషన్, డిజిటలైజేషన్‌ని ఉపయోగించడంతో, పవర్ గ్రిడ్ 99.79 శాతం సగటు ప్రసార వ్యవస్థ లభ్యతను నిర్వహించినట్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారవర్గాలు పేర్కొన్నాయి.

## చివరి దశలో గుత్తి-ధర్మవరం డబ్లింగ్ పనులు

### ద మ రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గుత్తి – ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని దమ రైల్వే జిఎం ఇంఛార్జ్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. శుక్రవారం నాడు ఈ మేరకు సికింద్రాబాద్‌లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో 74వ జోనల్ రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సమావేశం అరుణ్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపి నామా నాగేశ్వర రావు , పలువురు నామినేట్ సభ్యులు, ఆరు డివిజన్ల డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సులేటివ్ కమిటీ సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దమ రైల్వే ఐదు పెర్ఫార్మెన్స్ ఎఫిసియేన్సీ షీల్డులను (2021 – 22 ) ఏడాదికి గాను సాధించి భారతీయ రైల్వేలో అత్యధిక అవార్డులు పొందిన జోన్‌గా గుర్తింపు పొందిందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి కోసం టెండర్లను విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో నిర్భయ్ ఫండ్ కింద మొదటి దశలో 76 రైల్వే స్టేషన్లలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడంతో జోన్ పరిధిలోని అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు నిఘా వ్యవస్థలో ఉన్నట్లు అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. జోన్ ప్రయాణికులు సరుకు రవాణా రంగాలలో అనేక పరివర్తన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దీని ఫలితంగా జోన్ ఏప్రిల్ – జూలై 2022 కాలంలో రికార్డు స్థాయిలో సరుకు రవాణా లోడింగ్ నిర్వహించి రూ. 4048 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని ఆర్జించిందని అన్నారు. ప్రయాణికుల రంగంలో జోన్‌లో 78 మిలియన్ మంది ప్రయాణికుల రాకపోకలతో జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి నాలుగు నెలల్లో రూ.1617 కోట్లను సాధిం చిందన్నారు. జోన్ మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిం చిందన్నారు. ఇందులో భాగంగా అక్కన్నపేట – మెదక్ నూతన రైల్ ప్రా జెక్టు, భద్రాచలం – సత్తుపల్లి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్– మహబూబ్‌నగర్ డబుల్‌లైన్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు.



## నేటి నుంచి 29వ తేదీ వరకు వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** రాష్ట్రంలో శనివారం నుంచి ఈ నెల 29 వరకు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం దక్షిణ జార్కండ్ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తున విస్తరించి ఉన్నట్లు తెలిపింది. దీంతో పాటు దక్షిణ తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు మరో ఆవర్తనం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆగస్టు 29 వరకు విస్తారంగా వర్షాలు పడే చాన్స్ ఉందని వాతావరణ శాఖ చెప్పింది.

## నిషేధిత పురుగుమందుల అమ్మకం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిషేధిత పురుగు మందుల అమ్మకం ఇబ్బడిముబ్బడిగా సాగుతోంది. ప్రధానంగా గ్లైకో సెట్ అనే గడ్డి మందును వివిధ పురుగు మందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రంలో సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో ఈ పురుగు మందుల షాపు యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉద్యాన కళాశాలల్లో అదనంగా 120 కొత్త సీట్లు


**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యాన కోర్సులకు వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వీటిని మరింత విస్తృత పరచేందుకు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలల్లో సీట్లను పెంచింది. ఈ నేపథ్యంలో ఆయా కళాశాలల్లో ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా కొత్తగా మరో 120 సీట్లను పెంచింది. ఉద్యాన విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాల్లో ఉద్యాన కోర్సులకు సంబంధించి ఇప్పటి వరకూ 80 సీట్లు మాత్రమే ఉన్నాయి. వీటికి అదనంగా ప్రస్తుతం మరో 120 సీట్లను సృష్టించడంతో ఉద్యాన డిప్లొమో కోర్సులకు కొరత తీరనుందని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### సిఎంకు టిఎస్‌ఆర్టీసి జెఎసి నేతల వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుని సంస్థను పరిరక్షించాలని సీఎం కేసీఆర్‌కు టీఎస్ ఆర్టీసి జేఏసి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సీఎంకు వినతిపత్రం ఇచ్చినట్లు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కె.రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం తెలంగాణ వస్తే అక్రమ రవాణా ఆపి ఆర్టీసీని లాభాల బాటలోకి తెస్తానని, ఆర్టీసీని విస్తరించడం జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు జీతాలు ఇస్తామనీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సకల జనుల సమ్మెలో తెలంగాణ నహీ దియేతో బస్ కా పయ్యా నహీ చలేగా నినాదంతో ఉగ్రరూతలూగిస్తూ ఆర్టీసి కార్మికులు తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తు చేశారు.

# కుదుటపడుతున్న పాతబస్తీ..శుక్రవారం ప్రార్ధనలు ప్రశాంతం



**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్తపై గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా పాతబస్తీలో నెలకొన్న ఉద్రిక్త పరి స్థితులు క్రమేపి కుదుట పడుతున్నాయి. గడచిన నాలుగు రోజులుగా వరుసగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో శుక్రవారం నాటి సామూహిక ప్రార్ధనలు ఎలా జరుగుతాయోనని పోలీసులు ఆందోళన చెందినా అనూహ్యంగా గురువారం రాజాసింగ్‌పై పిడి నమోదు చేసి జైలుకు తరలించడంతో పాతబస్తీలో ఉద్రిక్త వాతావరణం చల్లబడింది. రాజాసింగ్‌ను జైలుకు తరలించిన తరువాత పాతబస్తీలో మజ్లిస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం గమనార్హం. ఇదే సమయంలో ఆ పార్టీ ఎంపి అసదుద్దీన్ ఓవైసి మాట్లాడుతూ శుక్రవారం నాడు ముస్లింలంతా ఎక్కడి వారు అక్కడి మసీదుల్లోనే ప్రార్ధనలను ప్రశాంతంగా చేసుకోవాలని కోరడం పోలీసులకు మరింత ఊరటనిచ్చింది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పాతబస్తీలోని మక్కా మసీదు సహా అన్నిచోట్ల జరిగిన ప్రార్ధనలు ప్రశాంతంగా ముగి యడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

హైదరాబాద్‌లో మునవర్ ఫారుఖీ నిర్వహించిన కామెడీ షోను అడ్డుకునేందుకు యత్నించి హౌస్ అరెస్టయి, మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఒక వ ర్గం ప్రజల మనోభావాలను గాయపరిచిన గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్‌ను జైలుకు పంపాలన్న సర్కారు నిర్ణయం చివరకు ఫలించడంతో దీని దరిమిలా పాతబస్తీ సహా నగరంలోని పలుచోట్ల నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. గత సోమవారం రాత్రి రాజాసింగ్ యూ ట్యూబ్ ఛానల్‌లో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడం తెలిసిందే. దీని తరువాత పాతబస్తీతో పాటు పశ్చిమ మండలంలోని కొన్నిచోట్ల ఒక వర్గం యువకులు ఆందోళనకు దిగడం, రాజాసింగ్ దిష్టిబొమ్మలను దహనం చేయడం విదితమే. దీని తరువాత మంగళవారం నాడు ఆయా పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల నేపథ్యంలో రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసినా నాంపల్లికోర్టులో చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య ఆయనకు బెయిలు లభించింది. దీంతో మజ్లిస్ శ్రేణులతో పాటు ఒక వర్గం యువకులు ఆందోళనను మరింత తీవ్రతరం చేశారు. దీంతో బుధవారం నాడు పాతబస్తీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రబలగాలను రంగంలో దించారు. సాయంత్రం వేళలోనే దుకాణాలను మూయించారు. దీని తరువాత గురువారం రాజాసింగ్‌పై పోలీసులు పక్కాగా వ్యవహరించి పిడి చట్టాన్ని ప్రయో గించి చర్లపల్లి జైలుకు తరలించడం సంచలనం రేపింది. ఇక శుక్రవా రం ఉదయం నుంచి పాతబస్తీలో సాధారణ పరిస్థితులు కనిపించాయి. దుకాణాలు, వ్యా పార సంస్థలు యధావిధిగా పనిచేయగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు రవాణా వ్యవస్థలు మామూలుగానే పనిచేశాయి. మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయంలో మక్కామసీదులో సామూహిక ప్రార్ధనలు ప్రశాంతంగా ముగియ దంతో అక్కడ బందోబస్తులో వున్న పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదే సమయంలో ఇతరచోట్ల జరిగిన ప్రార్ధనలు సైతం ప్రశాంతంగా ముగిశాయి. దీని తరువాత సాయంత్రం వేళ పాతబస్తీ సహా పశ్చిమ మండల పరిధిలో ఉద్రిక్తతలు చెలరేగిన ప్రాంతాలలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ముందుజాగ్రత్తచర్యగా పోలీసు బందోబస్తు మాత్రం కొనసాగిస్తున్నారు.



# వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు అవతార్ సీక్వెల్ రెడీ

ప్రపంచ వ్యాప్తంగా పలు హాలీవుడ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు జేమ్స్ క్యామెరాన్... ఆయన కెరీర్‌లో చేసినవి కొద్ది సినిమాలే అయినా వాటిలో అత్యధికంగా భారీ సక్సెస్‌లు అందుకున్న సినిమాలు న్నాయి.. అప్పట్లో టెర్మినేటర్, పిరాన్హా2, ఇలా చాలా సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయల కలెక్షన్లు రాబట్టుకున్నాయి. కాతా 2009లో ఆయన తీసిన గ్రాండియర్ విజువల్ అడ్వెంచరస్ చిత్రం అవతార్.. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కలెక్షన్లు సొంతం చేసుకుందీ చిత్రం.. కాగా అవతార్ మూవీకి సీక్వెల్‌గా తీస్తున్నట్టు ప్రకటించిన జేయ్స్ దానికి సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను కూడ విడుదల చేశారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 16న భారీగా విడుదల కాబోతోంది.. కాగా అవతార్ రీ మాస్టర్ వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ఫ్యాన్స్ కోరగా సెప్టెంబర్ 23న విడుదల చేస్తున్నట్టు సోషల్‌మీడియా ద్వారా ఆయన వెల్లడించారు. కాగా సీక్వెల్ మూవీలపై భారీగా అంచనాలు ఏర్పడ్డాయి.




# గ్రాండ్‌గా 'గీత' ఆవిష్కరణ



గ్రాండ్ మూవీస్ పతాకంపై ఆర్ రాచయ్య నిర్మించిన విభిన్నకథా చిత్రం గీత. దర్శక సంచలనం వివి వినాయక్ ప్రియ శిష్యుడు విశ్వ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకున్న గీత చిత్రం సెప్టెంబర్ 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుక హైదరాబాద్‌లో జరిగింది. క్రేజీ కథానాయిక హెబ్బాపటేల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్యపాత్రలో పోషించగా, సాయికిరణ్ విలన్‌గా నటిస్తున్నారు.. సుభాష్ ఆనంద్ సంగీత సారథ్యం వహించిన గీత చిత్రంలోని గీతాలకు సాగర్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ ఆడియో సంస్థ టిప్స్ ఈ చిత్రం ఆడియో హక్కులను దక్కించుకుంది.. గీత చిత్రం ఆడియో విడుదలలో మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ మంత్రి పి.శివారెడ్డి తనయుడు పి.గిరిధర్‌రెడ్డి ప్రముఖ నిర్మాతలు మల్లిడి సత్యనారాయణరెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్, యువ దర్శకుడు డైమండ్ రత్నబాబు, హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్ తదితరులు ప్రసంగించారు. దర్శకుడు విశ్వ మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం నా గురువు దైవం అయిన వినాయక్‌గారే ఇప్పించారన్నారు. అనివార్య కారణాల వల్ల ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని అన్నారు.. నిర్మాత రాచయ్యగారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. అలాగే గీత విడుదలకు సహాయ సహకారాలు అందిస్తున్న పోలిశెట్టి, డివిడి విజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞుతలు అని అన్నారు.. నిర్మాత ఆర్ రాచయ్య మాట్లాడుతూ, సెప్టెంబర్ 9న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామన్నారు. హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్, ఈచిత్రంలో నటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు..



# 'ఫస్ట్‌డే ఫస్ట్ షో' ట్రైలర్

ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్, శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్స్, మిత్ర వింద మూవీస్ ఫస్ట్‌డే ఫస్ట్ షో చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా , శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్ రోమ్-కామ్ ఎంటర్‌టైనర్ ఫస్ట్‌డే ఫస్ట్ షో.. శ్రీకాంత్‌రెడ్డి , సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర వింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడిద శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. అనుదీప్ కెవి ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది..తాజాగా ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. ఈ ట్రైలర్‌లో మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఆసక్తికరంగా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్ ను మెప్పించే అవకాశం వస్తుంది.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడాలని కోరుతున్నారు. టీజర్‌తో ఇప్పటికే ఫ్లాట్‌ఫామ్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెరెస్టింగ్‌గా టీజర్ సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. టీజర్‌తో ఇప్పటికే ఫ్లో లైన్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెస్టింగ్‌గా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్‌ను మెప్పించే అవకాశం వస్తుంది.పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషీ సినిమా ఫస్ట్ డే ఫస్ట్‌షో చూడాలని కోరుకుంటుంది. టిక్కెట్ల కోసం అన్నివిధాలుగా ప్రయత్నించి విఫలమైన హీరో చివరి ప్రయత్నంగా థియేటర్లలో విడుదలకు కథ బాగా నచ్చిందన్నారు.

# 'కొత్తకొత్తగా' థియెట్రికల్ ట్రైలర్



ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని, హీరోహీరోయిన్లుగా హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో మురళీధర్‌రెడ్డిముక్కర నిర్మిస్తున్న చిత్రం కొత్తకొత్తగా.. ఆనంద్, తులసి, కాశీవిశ్వనాద్, కల్యాణి నటరాజన్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రానికి సంబంధించిఆన ఫస్ట్‌లుక్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రెండు నిముషాల 30 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. యూత్‌ఫుల్ ఎలిమెంట్స్, డిఫరెంట్ లవ్‌స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ ట్రైలర్ టైటిల్‌కి తగ్గట్టే కొత్తకొత్తగా ఉంది. సరదా ఫ్యామిలీ కాలేజ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మొదలై చివరల్లో సీరియస్ డ్రామాగా మలుపు తీసుకోవటం కథపై మరింత ఆసక్తిని పెంచింది.. అజయ్ తన నటనతో ఆకట్టుకున్నారు. కాశీవిశ్వనాద్ తులసి, కల్యాణి నటరాజన్ పాత్రలుకీలకంగా ఉన్నాయి.. సాంకేతికంగా ట్రైలర్ ఉన్నతంగా ఉంది.. ట్రైలర్‌కు శేఖర్ చంద్ర అందించిన నేపథ్య సంగీతం ఆకట్టుకుంది. సిధ్ శ్రీరామ్ పాడిన ఆకాశం నా కోసం పాట నేపథ్యంలో అద్భుతంగా ఉంది.. వెంకట్ కెమెరా, పనితని డీసెంట్‌గా ఉంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచింది.. ఈచిత్రానికి ప్రవీణ్‌పూడి ఎడిటర్‌గా , సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు..



# ఊర మాస్ అవతార్‌లో..

నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం దసరా.. ఇది నానికి తొలిపాన్‌ఇండియా మూవీ.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ రూరల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దసరా కోసం నాని తొలిసారిగా ఊర మాస్ అండ్ రగ్డ్ లుక్ లోకి మేకోవర్ అయ్యారు. ఇందులో అయన తెలంగాణ యాసలో డైలాగులుచెప్పబోతున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో ఆయన డైలాగులు ఆశ్చర్య పరిచాయి. ఈ సినిమా కథంతా పెద్దపల్లి జిల్లాలోనిగోదావరి ఖని లోని సింగరేణి బొగ్గ గనుల్లో ఉన్న ఒక గ్రామంలో సెట్ చేయబడింది.. ఇప్పటికే దసరా ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కు విశేష స్పందన లభించింది.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. దసరా చిత్రాన్ని శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



# న్యూలుక్‌లో కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.. ఎలాంటి బ్యాగ్రౌండ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్‌అయిన నటుడు కుర్ర హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు.. యూత్‌ను అట్రాక్ట్ చేసే కథలతో మరింత దగ్గరవుతున్నారు.. తాజాగా ఈ యంగ్‌హీరోకొత్త ఫొటో షూట్‌లో స్టైలిష్‌గా ఎలివేట్ అవుతున్నారు.. యంగ్ హీరో కల అద్దాలు షూట్‌లో సరికొత్త స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటున్నారు. పక్కనే పాత తరం కారు నుంచి వస్తున్న పొగలు కంప్లీట్ బ్లాక్‌ల షూట్ చేసిన వింటేజ్ లుక్ ఆద్యంతం అబ్బుర పరిచింది.. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది.. యంగ్ హరీఓ అభమానులను ఆకట్టుకుంటుంది.. ఈ లుక్ యంగ్ హీరోలో ఓ ఛేంజ్ అని చెప్పొచ్చు.. ప్రస్తుతం ఈ హీరో చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. గీతాఆర్ట్స్, మైత్రీ మూవీమేకర్స్, వంటి అగ్ర నిర్మాణ సంస్థల్లో సినిమాలు చేస్తున్నారు.. మంచి కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంటునాన్రు.

# జాన్ అబ్రహం ఫస్ట్‌లుక్




ఇండియాలో భారీ చిత్రాలను నిర్మించే ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం పఠాన్.. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ హీరోగా రూపొందుతున్న ఈసినిమా విడుదలకు ఇంకా 5 నెలల సమయం మాత్రమే ఉంది.. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ క్రమంలో సినిమాలో ప్రతినాయకుడిగా నటిస్తున్న జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్రయూనిట్ విడుదలచేసింది.. ఇప్పటి వరకు విడుదలైన షారూక్ ఖాన్ లుక్, దీపిక పడుకొనే గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సెనే ్సషన్ క్రియేట్ చేశాయి.. కిపుడు జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. ఈసినిమాకు సంబంధించి ప్రతి విషయాన్ని రివీల్ చేస్తున్నపుడు ట్రెమెండస్ స్పందన వస్తోంది..

జాన్ అబ్రహం లుక్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లాడారు. ఈచిత్రంనుంచి వచ్చిన అప్‌డేట్ ప్రేక్షకులకు మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. పఠాన్ సినిమాలో బజ్ క్రియేట్ చేసేంత గొప్ప కంటెంట్ ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.,. దీనికి కారణం ఈసినిమా గురించి అందరూ గొప్పగా మాట్లాడుకోవటమో కాదు.. ఆసక్తిగానూ ఎదురుచూస్తున్నారని అన్నారు..

ఈ చిత్రంలో జాన్ అబ్రహం ప్రతి నాయకుడిగా నటిస్తున్నారని అన్నారు.. పఠాన్‌సినిమాలో షారూక్ ఖాన్, జాన్ అబ్రహం మధ్య రసవత్తరమైన పోరు ఉంటుందన్నారు.. అందుకనే జాన్ అబ్రహంకు సూపర్ స్లిక్ లుక్‌లో మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.

## పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన

# 'అలా నిన్నుచేరి'



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం చేస్తూ కొమ్మాలపాటి సాయిసాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం అలా నిన్నుచేరి..హుషారు సినిమాతో సక్సెస్ కొట్టి నటుడిగా పేరు తెచ్చుకున్న దినేష్ తేజ్ హీరోగా, హెబ్బాపటేల్ పాయల్ రాధాకృష్ణ హీరోయిన్ల్లుగా నటిస్తున్న ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వెంకటేశ్వరస్వామి ఆలయంలోజరిగింది. హీరో హీరోయిన్లు పైచిత్రీకరించిన తొలి సన్నివేశానికి మందడి కిశోర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు9 క్లాప్ ఇచ్చారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు మూర్తి , హనుమంతరావు, కృష్ణారావు, గరుడవేగ అంజి, హుషారు ఫేం తేజస్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.దర్శకత్వ బాధ్యతను మాత్రమే కాకుండా కథ, కథనం, మాటలు కూడ మారేష్ శివన్ అందించారు.. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈచిత్రం రెగ్యులర్ చిత్రీకరణ సెపె ్టంబర్ 5 నుంచి ప్రారంభం కానుంది..

# సహజంగా ఉంటూనే అందంగా..



కొరియన్ సినిమాలు, సిరీస్‌లు యువతను ఆకట్టు కుంటోన్న సంగతి తెలిసిందే! ఇప్పుడు వాళ్ల మేకప్ స్టైల్ పైనా మనమ్మాయిలు మనసు పారేసుకుంటున్నారు. సహజంగా ఉంటూనే అందంగా కనిపించడం దీని ప్రత్యేకత. తారలు సైతం దృష్టిపెడుతున్న దీన్ని మీరూ ప్రయత్నించేయండి.. ముందుగా స్మూత్ ఫినిషింగ్ ఉన్న బేస్‌ను ముఖానికీ, మెడకీ రాయాలి. లైట్ వెయిట్, కుషన్ ఫౌండేషన్ తరహావి ఎంచు కుంటే మేలు. అలాగే పీచ్, ఎరుపు, గులాబీ, నారింజ రంగులను పెదాలకు ఎంచుకోవాలి. ఆపై లిప్‌గ్లాస్ పూయాలి. సన్నగా, విల్లు తరహా కనుబొమ్మలను కాకుండా వీళ్ల నిండైన వాటికి ప్రాధాన్యమిస్తారు. వీటి ద్వారా యూత్ లుక్ వస్తుందన్నది వాళ్ల అభిప్రాయం. కాబట్టి కాస్త మందంగా ఉండేలా చూసుకోండి. ముఖంలో కళ్లదే ప్రధానపాత్రగా భావిస్తారట. అందుకే వాటికి కొంచెం ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.

**పొడవైన కనురెప్పలు..** కావాలంటే కృత్రిమవాటిని వాడొచ్చు. తర్వాత కనుమొనల్లో మెలి తిరిగినట్టుగా ఐలైనర్ రాయాలి. కనురెప్పలపైపీచ్, ఎరుపు, లేత గులాబీ రంగులను అద్దాలి. కాస్త గ్లిట్టర్‌ను అద్దితే సరి. పీచ్ షిమ్మర్ ను బ్లష్‌లా చెంప లపై లైట్‌గా అద్దాలి అంతే..! సంప్ర దాయ మైనా, ఆధునిక దుస్తుల కైనా ఈ లుక్ సరిగ్గా సరిపోతుందంటున్నారు స్టైలిస్టులు. మరి.. ప్రయత్నిస్తారా! ❑

# ఎగతాళి దాటి.. కోట్లల్లో వ్యాపారం



అమ్మానాన్న ఉద్యోగులు. ఆమె కూడా వాళ్లలా మంచి ఉద్యోగంలో స్థిరపడాలనుకుంది. కష్టపడి చదివి, సాధించింది కూడా! ఇంకా ఏదో సాధించాలి అన్న తపన వ్యాపారం వైపు నడిపింది. అనుభవం లేదు. నడిపించేవారు లేరు.. అయినా ఒక్కో అనుభవాన్నీ పాఠం నేర్చుకుంటూ ముందుకు నడిచింది డాలీ కుమార్. ఇప్పుడామె వ్యాపారం రూ.500 కోట్లు పైమాటే! ఈ స్థాయికి ఆమె ఎలా చేరిందో చదివేయండి.

ప్రతిదాన్నీ తెలుసుకోవన్న తపనే. బోలెడు విషయాలను నేర్పిస్తుంది' అంటుంది డాలీ. పుట్టింది ఢిల్లీ. అమ్మ ఉపాధ్యాయురాలు. నాన్న కోల్ ఇండియాలో ఇంజినీర్ ఆయన ఉద్యోగరీత్యా దేశంలోని పలు ప్రాంతాల్లో నివసించింది. చాలా మధ్యతరగతి కుటుంబాల్లాగే భవిష్యత్ బాగుండాలంటే ఇంజినీరింగ్ లేదా మెడిసిన్ తీసుకోవాలన్న ఆలోచన వాళ్లింట్లోనూ ఉండేదట. దానికి తగ్గట్టుగానే తను ఇంజినీరింగ్ వైపు వెళ్లింది. అయితే భిన్నమైన బ్రాంచిని ఎంచుకుంది. నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి కాస్మొటిక్ ఇంజినీరింగ్ చేసింది. చదువు పూర్తవుతుండగానే సౌందర్య ఉత్పత్తుల సంస్థలో ఉద్యోగం వచ్చింది. క్వాలిటీ అస్యూరెన్స్, ప్రొడక్షన్ విభాగాల నుంచి సేల్స్ అండ్ మార్కెటింగ్ వరకూ వివిధ విభాగాల్లో పనిచేసింది. దీంతో ఉత్పత్తుల నాణ్యత, మార్కెటింగ్ మెలకువలు వంటి ఎన్నో అంశాలపై మంచి అవగాహన వచ్చింది. వివిధ సంస్థల్లో చేసిన అనుభవం వీటిపై పట్టునిచ్చింది.

'దేని గురించైనా పూర్తిగా తెలిసింది అనిపించాక 'సొంతంగా ప్రయత్నిస్తే?' అన్న ఆలోచన మొదలవుతుంది. పైగా నేను బ్రాండ్‌లను నిర్మించడం, వాటిని మార్కెట్‌లోకి విడుదల చేయడం.. వీటిపైనే ఎక్కువగా పని చేశా. దీంతో సొంత సంస్థ ఏర్పాటు చేయాలన్న కోరిక మొగ్గతొడిగింది. అది నన్ను నిలువనీయలేదు' అంటుంది డాలీ. అలా 2007లో 'కాస్మిక్ న్యూట్రాకోస్' ప్రారంభించింది. ఇదో థర్డ్ పార్టీ లేబుల్ మాన్యుఫాక్చరింగ్ సంస్థ. అంటే తన ఉత్పత్తులను ఒప్పందం చేసుకున్న వేరే సంస్థల పేరు కింద అమ్మడమన్న మాట. డాబర్, లాక్మే, మమా ఎర్త్, పర్పుల్, షుగర్ వంటి ఎన్నో ప్రఖ్యాత సంస్థలతో పనిచేసింది.

**మార్పుతోనే వృద్ధి....** కాలానికి, ప్రజల అవసరాలకూ తగినట్టుగా వ్యాపారమూ మారాలన్నది ఈమె ఆలోచన. 'అది 2009. చాలా మంది ఆరోగ్యాన్నిచ్చే ఆహారం ముఖ్యంగా సేంద్రియ పదార్థాలపై దృష్టిపెడుతుండటం గమనించా. ఈ క్రమంలోనే ఓసారి ఒక పెద్దావిడ కలిసింది. డబ్బు పెట్టినా ఆరోగ్యకర జీవనశైలి కొనసాగించ లేకపోతున్నా అని వాపోయింది. అప్పుడే దానికోసం ఏదైనా చేస్తే బాగుంటుందనుకున్నా. ఫలితమే 'గయా'. దీన్ని హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దీలో ప్రారంభించా. సేంద్రియ పదార్థాలతో చేసిన హెల్త్ మిక్స్‌లు, టీ, ఆహార పదార్థాలు, స్నాక్స్ ఇలా 80 రకాలు మార్కెట్‌లోకి తెచ్చా. సూపర్ సక్సెస్ అయ్యింది. కానీ నేను చదివిన కాస్మొటాలజీపై ఏమీ చేయలేకపోతున్నానన్న బాధ వెంటాడేది. ఓసారి 'అమ్మల క్రీమ్‌నే మేమూ వాడాలా' అని ఓ టీనేజీ అమ్మాయి అనడం విన్నా. నిజమే.. టీనేజర్లకు ప్రత్యేక క్రీములు ఏమీ లేవు. ఏ వయసు వారికైనా ఒకేరకమైన సౌందర్య ఉత్పత్తులు. వారి కోసమే మూడేళ్ల పరిశోధన చేసి, 2017 లో 'స్కినెల్లా' ప్రారంభించా. ఇవన్నీ పెటా సర్టిఫికేషన్ పొందినవీ, వీగన్‌వీ' అని గుర్తు చేసుకుంది డాలీ. ఇప్పుడు ఆమె సంస్థలో 1500 మందికిపైగా పని చేస్తున్నారు. ఉత్పత్తులు సింగపూర్, యుఎఇ, ఇలా మరెన్నో దేశాలకూ ఎగుమతవుతున్నాయి. 40 వేల రిటైల్ అవుట్ లెట్లతోపాటు ఈకామర్స్ సంస్థల్లో దొరుకుతున్నాయి. వ్యాపారం రూ.500 కోట్లకు పైమాటే. '15 ఏళ్లలో రూ.500 కోట్ల వ్యాపారం వినడానికి ఎంత బాగుంటుంది! ఇక్కడి వరకూ చేరడానికి ఎన్నో సవాళ్లను దాటిన తర్వాతే సాధ్యమైందిది. కొత్త సంస్థ, ఏమాత్రం అనుభవం లేదు. నిపుణులను ఎక్కడి నుంచి ఎలా ఎంచుకోవాలో తెలియదు. దీనికితోడు అమ్మాయి ఏం చేయగలుగుతుందన్న అపనమ్మకం. నా విషయానికొస్తే.. ఉన్నదల్లా చేయగలనన్న నమ్మకం, కష్టపడే తత్వం. ఉత్పత్తులకు ఆదరణ ఎలా ఉందో తెలుసుకోవడానికి దుకాణాలకు వెళితే 'గయా.. (వెళ్లిపోవడం) పేరుకు తగ్గట్టే ఇలాంటి ఉత్పత్తులు రోజుకోటి వస్తాయి. మరుసటి రోజు కనుమరుగవుతాయి' అంటూ ఎగతాళి చేసేవారు. ఓపికతో మా ఉత్పత్తుల గురించి వివరించేదాన్ని. నెమ్మదిగా ఆదరణ పెరిగింది. తర్వాత రిటైలర్ల ధోరణీ మారింది. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఓపికతో నెట్టుకుంటూ వచ్చా. నా కుటుంబమూ నాకు తోడుగా నిలిచింది. అందుకే అవేమీ నన్ను ఆపలేకపోయాయి. అలాగని కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయలేదు. రెంటికీ సమాన ప్రాధాన్యమిచ్చా. మన ధైర్యానికి కుటుంబ ప్రోత్సాహం తోడైతే అద్భుతాలు సృష్టించొచ్చు. 50 ఏళ్ల వయసులోనూ యువతరంతో పోటీ పడుతున్నానంటే అదే కారణం. వ్యాపారంలో ఏటా 30 శాతం వృద్ధి ఉంటోంది. దాన్ని మరింత పెంచడం నా లక్ష్యం.' ❑

# ఒత్తిడికి ప్రోబయోటిక్స్ ఆహారం

**ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అయితే ఒత్తిడిని ఎదుర్కోవడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు.** మనం ప్రోబయోటిక్స్ ఆహారం (మంచి బ్యాక్టీరియా) తీసుకుంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా సంతోషంగా ఉండవచ్చు. ప్రోబ యోటిక్స్ ఆహారం కావాలంటే కొద్దిసేపు పులవడానికి అవకాశమునన ఇడ్లీ పిండి, దోసెపిండి, మజ్జిగ వంటి వాటిల్లో మన జీర్ణ వ్యవస్థకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా పుష్కలంగా ఉంటుంది. ఈ బ్యాక్టీరియానే మనం ప్రోబ యోటిక్స్ అని పిలుస్తాం. హార్వర్డ్ విశ్వ విద్యాలయ నిపుణుల ప్రకారం డయెరియా, మలమద్దకం తదితర సమస్య లను ప్రోబయో టిక్స తో ఎదుర్కోవచ్చని సూచిస్తున్నారు.

**ప్రోబయెటిక్స్‌తో ఆనందంగా ఎలా ఉండగలం :** ఆనందంగా ఉండడానికి ప్రోబయోటిక్స్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పోషకాహార నిపుణులు డాక్టర్ అనుజా గౌర్ తెలిపారు. అయితే ఓ చిన్న ఉదాహరణతో ఆమె విశ్లేషించారు. కాగా డిప్రెషన్, మానసిక ఒత్తిడితో బాధపడే వారికి డాక్టర్లు స్వాంతన కలిగించే మందులు సూచిస్తుంటారు. అదే విధంగా ప్రోబయో టిక్స్‌తో మానసిక సమ స్యలకు చెక్ పెట్టవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే ఎక్కువగా పాలు సంబం ధించిన పదార్థాలలో ప్రోబయోటిక్స్ సమృద్ధిగా లభిస్తుంది.

**సానుకూల ఆలోచనలు :** మన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే ఎలాంటి సమస్య ఉండదని, అలాకా కుండా ఎదైనా మస్యుంటే కావాల్సి న శక్తి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలి. అయితే ప్రోబయోటిక్స్ ఆహారం తీసుకుంటే సానుకూల ఆలోచనలతోపాటు సంతోషంగా ఉండవచ్చు. ❑



# కాలుష్య రక్షణకు ..

చర్మ సోయగాన్ని దెబ్బతీసే వాటిలో కాలుష్యం ప్రధానమైనది. కాలుష్యం ప్రభావంతో చర్మం రంగు మారడం, మచ్చలు ఏర్పడడం, వయ సు పైబడి నట్టు కనిపిస్తుంది. చర్మంగరుకుగా మారుతుంది. ఈ సమస్యలు ఎదుర వకూడదంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

**అవేమిటంటే..**

- ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు తలచుట్టూ స్కార్ఫ్‌లేదా దుపట్టా కప్పుకోవాలి.
- ఎండ పూట అడుగు బయట పెట్టేముందు సన్‌స్క్రీన్ రాసుకోవడం మరచిపోవద్దు. అవసరమైతే గొడుగు వెంట తీసుకెళ్లాలి.
- రాత్రిపూట నిద్రపోయే ముందు ఒంటికి మాయిశ్చరైజర్ రాసు కోవాలి.
- వారంలో ఒకసారి అయినా నూనెతో స్నానం చేయాలి. దాంతో చర్మం మీది నూనెలు నిలిచి ఉంటాయి.
- సబ్బు బదులు అప్పుడ ప్పుడూ కుంకుడు కాయల పొడి, సెనగపిండి, పసుపులో తగు మోతాదులో నీళ్ల కలిపి స్నానం చేసేటప్పుడు ఒంటికి రుద్దుకోవాలి.
- ఇంటికి వచ్చిన తరువాత వేడినీళ్లు, స్క్రబ్బర్‌తో ముఖం కడుక్కో వాలి. ఇలా చేస్తే ముఖం మీది మలినాలు, మురికి తొలగి పోతాయి.
- ఈ జాగ్రత్త లతో పాటు పోషకాహారం తీసుకోవడం ముఖ్యమే. దాంతో ఒంట్లోని విష పదార్థాలు బయటకు వెళతాయి. చర్మం నిగారింపు సంతరించు కుంటుంది. ❑



# రక్తపోటును తగ్గించే..



మనం తోడేసిన పాలు పెరుగుగా మారడానికి మనకు మేలు చేసే ఒక రకం బ్యాక్టీరియానే అన్న సంగతి మనకు తెలిసిందే ఇలా పాలను పెరుగుగా మార్చే బ్యాక్టీరియా పుష్కలంగా ఉన్న పదార్థాలను 'ప్రోబ యాటిక్' ఉత్పాదనలుగా మార్కెట్‌లో అమ్ముతున్న విషయమూ మనకు కొత్త కాదు. ప్రోబయాటిక్స్ ఉన్న ఆహారాలు అధిక రక్తపోటును తగ్గిస్తాయన్న విషయాన్ని ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకులు కొద్దికాలం కిందట ఒక అధ్యయనంలో తెలుసు కున్నారు. ఈ సంగతి ఆస్ట్రేలియా నుంచి వెలువడే హెల్త్ జర్నల్ 'హైపర్‌టెన్షన్'లోనూ ప్రచురితమైంది. ఒకవేళ మీకు హైబిపి లేకపోయినా ఫరవాలేదు. పెరుగూ, ఒకింత పులిసిన అట్లు వంటి టిఫిన్లు పుష్కలంగా తీసుకుంటూ ఉంటే ఇందులోని ప్రోబయాటిక్ బ్యాక్టీరియా రక్తపోటును చాలావరకు నివారిస్తుంది. ఫలితంగా గుండెజబ్బులూ, పక్షవాతం ప్రమాదాలూ చాలావరకు నివారించు కోవచ్చు. ❑

# చెలి చిట్కా

సొరకాయ కానీ, బీరకాయ కానీ తొడిమ దగ్గర మూడంగుళాల ముక్క ఉంచి ఎండబెట్టండి దోసెలు వేసేటప్పుడు పెనం మీద నూనె రాయడానికి అది ఎంతో బాగా ఉపయోగ పడుతుంది. ❑



# తల్లి పాలకు బొప్పాయి!

**కంటికింపైన రంగు, తియ్యని రుచిలో నోరూరిస్తుంది బొప్పాయి. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు. ముఖ్యంగా మహిళలు తప్పనిసరిగా తినాల్సి న పండు ఇది.**

- అరుగుదల సమస్యలు ఉన్నవారు.. బొప్పాయిని తింటే సరి. ఇందులోని పపెయిన్ అనే ఎంజైమ్ ఈ ప్రక్రి యను వేగవంతం చేస్తుంది. అందుకే మాంసాహారం వండేటప్పుడు త్వరగా ఉడకడానికి బొప్పాయి ముక్కలను వేస్తారు. ఇందులో పీచు శాత మూ ఎక్కువే ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకెళ్లి.. చర్మం నిగారింపుతో కనిపిస్తుంది.
- రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎడిమా వంటి సమస్యలతో బాధపడేవారు బొప్పాయిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులోని ఎ,సి విటమిన్లు, కాపర్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తీసుకోవడం వల్ల పోషకాహారలోపమై తగ్గుతుంది.
- గుండె వ్యాధులు ఉన్నవారు తరచూ బొప్పాయి తీసుకోడం మంచిది. మధుమేహమూ అదుపులో ఉంటుంది. అధిక రక్తపోటుని అదుపులో ఉంచుతుంది.
- బొప్పాయి ముక్కలను పాలతో కలిపి ఉదయం పూట అల్పాహారంగా తీసుకుంటే.. బాలింతల్లో పాలు పడతాయి. ఇందులోని పోషకాలు నెలసరి క్రమంగా వచ్చేలా చేస్తాయి. పచ్చిబొప్పాయిని రుతురోజుల్లో మినహా మిలిగిన సమయంలో తింటే.. గర్భాశయం ఆరోగ్యంగానూ ఉంటుంది. ❑

# పరమేశ్వరిదేవి వైభవం

**ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరిదేవి.**

ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ పట్టణంలో శ్రీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరించింది. ఆర్యవైశ్యభక్తులు ఈ తల్లిని ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. కన్యకాపరమేశ్వరి దేవి దుష్టశిక్షణ విష్ట రక్షణ నిమిత్తం ఇక్కడ వెలసిందని ప్రతీతి. అమ్మవారిని ఆర్యవైశ్య మహిళలు ఆరాధిస్తారు. పూజిస్తారు. ప్రతి నిత్యం ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. అమ్మ అదిశక్తి స్వరూపం ఏ రూపంలో వున్నా విశ్వమాత వాసవీమాతగా, వాసవాంబ, వాసవీదేవిగా అవతరించింది. ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవతగా ప్రతినిత్యం పూజలందుకుంటోంది. వాసవీ మూలధారణ పేరిట వాసవీ భక్తులు ఏటేటా నియమనిష్టలతో వాసవీ మాల ధరిస్తారు. వాసవాంబను ప్రార్థించి వాసవీవ్రతం కూడా చేస్తారు. 10,11 శతాబ్దాలలో ఈ ప్రాంతానికి చెందిన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో దేవి యాగం చేసారు. వారు వైశ్య కులానికి చెందిన వారు, కొద్ది రోజులకు వారికి కవలలు పుట్టారు. వారికి వాసవి, విరూపాక్షుడు అని పేర్లు పెట్టారు కొన్నాళ్లకు వారు పెరిగి పెద్ద అయ్యాక వాసవీ కన్య అందమైన కన్యగా కనిపించడంతో అటు వైపుగా వచ్చిన విష్ణువర్ధనుడు అనే రాజు ఆమెను చూసి మోహించాడు ఆమెను పెళ్లిచేసుకుంటానని కబురు పంపాడు. అందుకు కుసుమ శ్రేష్టి నిరాకరించాడు. తాము వైశ్యుల కులానికి చెందినవారిమని, క్షత్రియ కులానికి వివాహ సంబంధం ఎలా కుదురుతుందని ఎదురు చెప్పడంతో రాజు విష్ణువర్ధనుడు అగ్రహిం చాడు. పెనుగొండ రాజ్యంపై దండయాత్ర చేసేందుకు వచ్చి భంగప డ్డాడు. దుష్టబుద్ధి కల రాజుకు బుద్ధి చెప్పినది. భద్రకాళీమాత రూపంలో అమ్మ వారు వచ్చి దుష్టబుద్ధి కల ఆ రాజు శిరస్సు నరికివేసింది. క్షత్రియులకు లొంగ కుండా తాను అగ్ని ప్రవేశం చేస్తానని చెప్పిన సాక్షాత్తు అమ్మవారి రూపంలో వున్న ఒక కన్య అగ్ని ప్రవేశం చేసి ప్రాణత్యాగం చేసింది. ఆదిశక్తిగా వెలసిన ప్రతి రూపమే శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరించింది. ఆమెకు ఎన్నో నామధేయాలు అమ్మవారుగా, వాసవీ మాతగా పెనుగొండలో వెలసింది. అనేకమంది భక్తుల హృదయాలలో చిర స్థాయిగా నిలిచి పోయింది వాసవీ అమ్మ వారుగా, వాసవీమాతగా పెనుగొండలో వెలసింది. వాసవీ అమ్మవారు. వాసమీమాతగా, వాసవాంబగా, వైశ్య కులదేవతగా ఆరాధ్యదేవతగా ప్రతి నిత్యం అనేక పూజలందుకుంటోంది. వాసవీమాత జన్మదినోత్స వం, అత్మార్పణ దినోత్స వంలను అత్యంతభక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యసోదర, సోదరీమణులు ప్రతీ ఏటా ఈ ఉత్స వాలను వైభవంగా చేస్తారు. ❑



ఆధ్యాత్మికం

# వ్యాయామం తర్వాత ..

**వ్యాయామం కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో ఆ తర్వాత కూడా కొన్ని టిప్స్ పాటించాలంటున్నా నిపుణులు..**

- కసరత్తులు చేసే సమయంలో శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. అందుకే వర్కవుట్స్ పూర్తయ్యాక నీళ్ల తాగడం మరిచిపోవద్దు. దీని వల్ల శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరుతుంది. డీహైడ్రేషన్ సమస్యఎదురుకాదు.
- తీవ్రంగా శారీరక శ్రమ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతుంది. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. అందుకే వ్యాయామం తర్వాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవడం మరిచిపోవద్దు. అప్పుడే ఒత్తిడి తగ్గి చురుగ్గా ఉంటారు.
- వ్యాయామం పూర్తయ్యాక శరీర భాగాలను తప్పకుండా స్ట్రెచ్ చేయాలి. ఇలా ఒక్కో భాగాన్ని ముప్పై సెకన్ల పాటు చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి. ❑





## భారత్, పాక్ మ్యాచ్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ప్రారంభించిన కొన్ని నిమిషాలకే అన్ని టికెట్లు అమ్ముడుపోతాయి. ఐసిసిలాంటి మేజర్ టోర్నీలకైతే మరింత డిమాండ్ ఉంటుంది. ఇపుడు తాజాగా ఆసియాకప్ పోటీల్లో భార్ పాక్ మ్యాచ్‌కు ప్రకటించిన టికెట్లు అన్నీ కూడా అమ్ముడయిపోయాయి. ఆసియాకప్ తర్వాత రెండునెలల్లోనే ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో కూడా భారత్ పాక్‌లు మరోసారి తలపడతాయి. ఈమ్యాచ్‌కు ఫిబ్రవరిలోనే టికెట్లు విడుదలచేస్తే ఐదునిమిషాల్లోనే టికెట్లన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇపుడు ఐసిసి భారత్ పాక్‌మ్యాచ్ చూడాలనుకునే అభిమానులకు మరో నాలుగువేలకుపైగా స్టాండింగ్‌రూమ్ టికెట్లు విడుదలచేసింది. ఒక్కో టికెట్ ధర 30 ఆస్ట్రేలియా డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ.1670గా ఉంది. మొదట వచ్చినవారికి మొదట పద్ధతిలో కేటాయిస్తున్నది. భారత్‌పాక్‌మ్యాచ్‌కోసం మరికొందరు అభిమానులకు ఛాన్స్ ఇచ్చాం. అక్టోబరు 23న ఆదివారం భారత్‌పాక్‌లమధ్య పోరు జరుగుతుంది. టీమిండియా పాక్ మ్యాచ్‌కున్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని ఈనిర్ణయం తీసుకున్నామని వీటితోపాటు ఐసిసి ఆతిథ్యం, ఐసిసి ట్రావెల్స్ అండ్ టూర్స్‌ప్రోగ్రామ్స్ తరపున పరిమిత సంఖ్యలో ప్యాకేజిలుకూడా అందుబాటులోకి తెచ్చామని, నవంబరు 13న జరిగే మెగా టోర్నీ ఫైనల్‌మ్యాచ్ టికెట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు ఐసిసి వెల్లడించింది.

## శతాధిక టెస్ట్‌మ్యాచ్‌క్రికెటర్‌గా
## ఇంగ్లండ్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్‌రికార్డు



**మాంచెస్టర్:** ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ అరు దైన రికార్డుసాధించాడు. క్రికెట్ చరిత్రలోనే మరెవ్వరికీ సాధ్యంకాని రికార్డు అందుకున్నాడు. సొంతగడ్డపై 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన తొలిప్లేయర్‌గా ఆండర్సన్ చరిత్రకెక్కాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్ట్‌తో ఆండర్సన్ ఈ రికార్డు చేజిక్కించుకున్నాడు. 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెలండూల్కర్‌కు కూడా ఈ రికార్డు సాధ్యం కాలేదు. సచిన్ సొంతగడ్డపై 94 మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఈజాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ ష్వదేశంలో 92 టెస్టులతో మూడోస్థానంలో ఉంటే ఇంగ్లండ్ సీనియర్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ 91 టెస్టులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. ఆండర్సన్ తర్వాత స్వదేశంలో వందటెస్టులు ఆడే అవకాశం ప్రస్తుతం స్టువర్ట్‌బ్రాడ్‌కు మాత్రమే ఉంది. ఇటీవలే 40వ ఏట ప్రవేశించిన ఆండర్సన్ వయసు మీదపడుతున్నా బౌలింగ్‌లో మాత్రం అదే పాటవం కొనసాగించాడు. ఇంగ్లండ్ తరపున 174 టెస్టులు ఆడి 658 వికెట్లు తీసాడు. అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆండర్సన్ మూడోస్థానంలో ఉన్నాడు

## ఆసియాకప్‌లో పాక్‌పై భారత్ గెలుపు తథ్యం

### విండీస్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్

**వెల్లింగ్టన్:** ఆసియా కప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు ఓడిస్తుందని న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్ అంచనావేసాడు. శనివారంనుంచి ఆసియా కప్ ప్రారంభం అవుతుండగా టీమిండియా తన మొదటిమ్యాచ్‌లోనే చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది.
అయితే ఈమ్యాచ్‌లో భారత్ జట్టే గెలుస్తుందని ఇప్పటికే మాజీ క్రికెటర్లు చాలామంది తమ అంచనాలను ప్రకటించారు. ఇపుడు ఇదే జాబితాలో స్కాట్ స్టైరిస్ కూడా చేరాడు. భారత్ పాకిస్థాన్‌మధ్య దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు 14 సార్లుపోటీపడితే ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. మిగిలిన ఆరుమ్యాచ్‌లకుగాను ఐదింట పాక్ గెలిస్తే ఒకమ్యాచ్ పలితం రాలేదు. ఆదివారం జరిగే మ్యాచ్‌లో కూడా భారత్ జట్టే హాట్‌ఫేవరేట్ అని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు చిత్తుచేయగలదు. ఒక్కపాకిస్థాన్‌నే కాదు టోర్నీలో పోటీపడుతున్న మిగిలిన నాలుగు జట్లు కూడా భారత్‌ముందు నిలవలేవని టీమిండియాకి ఆ సత్తా ఉందని స్కాట్ స్టైరిస్ ప్రకటించాడు.






## కౌంటీ క్రికెట్‌లోకి శుభమన్‌గిల్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌లోని కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భారత బ్యాటర్ శుభమన్‌గిల్ అరంగేట్రంచేయడానికి సిద్ధం అయ్యాడు. కౌంటీల్లోని గ్లామోర్గాన్‌జట్టు తరపున ఆడేందుకు అంతా సిద్ధంచేసుకున్నాడు. వీసా క్లియరెన్స్ రాగానే వెళతాడని అంచనా. 2022లో మిగిలిన సీజన్‌పాటు గిల్ గ్లామోర్గాన్ తరపున ఆడటం లాంఛనమేనని తెలుస్తోంది. కౌంటీల్లో గిల్ అరంగేట్రంచేస్తే ప్రస్తుత సీజన్‌లో కౌంటీల్లో ఆడేందుకు ఒప్పందంచేసుకున్న ఏడో భారత క్రికెటర్‌గా గిల్ నిలుస్తాడు. గిల్‌కంటే ముందు ఛతేశ్వర్‌పుజారా ససెక్స్ జట్టుకోసం, వాషింగ్టన్‌సుందర్ లాంకాషైర్‌తరపున, కృణాల్‌పాండ్యా రాయల్ లండన్‌కప్‌కోసం వార్విక్‌షైర్‌తరపున, కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మహ్మద్ సిరాజ్, మిడిల్‌సెక్స్ తరపున ఉమేష్‌యాదవ్, కెంట్ జట్టుతరపున నవదీప్‌సైనీలు ఇప్పటికే ఒప్పందాలుచేసుకున్నారు. వీరిలో పుజారా, సుందర్, పాండ్యా, ఉమేష్‌యాదవ్, సైనీలు ఇప్పటికే అరంగేట్రంకూడా పూర్తిచేసారు. కౌంటీల్లో ఆడేందుకు రాహుల్‌ద్రావిడ్‌ప్రోద్బలం ఉన్నట్లు సమాచారం. క్రికెటర్లు టచ్‌పోకుండా ఉండేందుకు కౌంటీల్లో ఆడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంగ్లండ్ పిచ్‌లపై రాణిస్తే వారి ఆటతీరు ఎంతో మెరుగుపడుతుందని వారి భావన. గతంలో రవిశాస్త్రి, సౌరవగంగూలీ తర్వాత కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో గ్లామోర్గాన్ తరపున ఆడిన మూడో ఇండియన్‌గా శుభమన్ గిల్ నిలుస్తున్నాడు. వెస్టిండీస్, జింబాబ్వే సిరీస్‌లలో గిల్ మంచి ఫామ్ చూపించాడు. జులైలో బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రీషెడ్యూలు టెస్టులో గిలక్ష్ రెండు ఇన్నింగ్స్‌లో 17, 4పరుగులుచేసి విఫలం అయ్యాడు. దేశీయ క్రికెట్‌లో రంజీట్రోఫీలో పంజాబ్‌తరపున 12 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడినగిల్ 1176 పరుగులుచేసాడు.

## మహిళల సింగిల్స్‌లో సైనా ఓటమి



**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు పతకం ఆశలు రేపటిన సీనియర్ షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో థాయిలాండ్‌కి చెందిన బుసానన్‌చేతిలో సైనా గురువారం పోరాడి ఓడింది.
ఇప్పటికే గాయం కారణంగా ఈ టోర్నీకి పివిసింధు దూరం కాగా తప్పకుండా పతకం గెలుస్తుందని అందరూ ఆశించిన సైనా నెహ్వాల్‌కూడా ఇంటిబాట పట్టింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం గెలుపొందిన సైనా నెహ్వాల్ గత రెండుమూడేళ్లుగా గాయాలకారణంగా చెప్పుకోదగిన ప్రదర్శన చేయలేకపోయింది. ఇటీవల ముగిసిన కామన్వెల్త్ గేమ్స్‌కి కూడా గాయం కారణంగా సైనా నెహ్వాల్ దూరం అయింది. ఈ నేపథ్యంలతో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటేలా కనిపించిన సైనా ఈరోజు మ్యాచ్‌లో 17:21, 21:16, 13:21 తేడాతో ఓటమి చవిచూసింది. నిజానికి మొదటి రెండుసెట్లలో బుసానన్‌కి సైనా గట్టిపోటీ ఇచ్చింది. ఇద్దరిమధ్య సుదీర్ఘ ర్యాలీలుకూడా నడిచాయి. కానీ చివరిసెట్‌లో సైనా తప్పిదాలు బుసానన్‌కి కలిసొచ్చాయి. ఇద్దరిమధ్య 64 నిమిషాలపాటు పోరుజరిగింది.

## కోబ్‌బ్రియాంట్‌కేసులో 31 మిలియన్ డాలర్ల పరిహారం



**లాస్‌ఏంజిల్స్:** అమెరికన్ బాస్కెట్ బాల్ దిగ్గజం కోబ్‌బ్రియాంట్ 2020లో హెలికాప్టర్ ప్రమా దంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. లాస్‌ఏంజిల్స్ సబర్బన్‌లో పొగమంచుకారణంగా హెలికాప్టర్ కుప్ప కూలి మంటలు చెలరేగాయి. దీంతో బ్రియంట్ తోసహా ఆయన 13 ఏళ్లకూతురు జియానా దుర్మరణం చెందా రు. హెలికాప్టర్‌లో ఉన్న మరో ఎనిమిది మంది కూడా సజీవదహనం అయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కలిపోయాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ డిప్యూటీస్‌తో అగ్నిమాపక అధికారులు అక్కడకు చేరుకుని ఫోటోలు తీసారు. ఆఫోటోలను సోషల్‌మీడియాలోషేర్‌చేయడంపై బ్రియంట్ భార్య వెనెస్సా ఎంతో మానసిక వేదనకు గురయింది. తన అనుమతిలేకుండా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌చేయడంపై ఆమె దావావేసింది. బుధవారం దావాను పరిశీలించిన తొమ్మిది మందితోకూడిన ధర్మాసనం తీర్పును వెనెస్సాకు అను కూలంగా ఇచ్చింది. కోబ్‌బ్రియంట్ భార్యసహా మిగిలిన అందరికీ కలిపి లాస్‌ఏంజెల్స్ కౌంటీ 31 మిలియన్ డాలరనలపరి హారం చెల్లించాలని జ్యూరీ ఆదేశించింది. వెనెస్సా, బ్రియంట్‌కుటుంబంతోపాటు క్రిస్ చెస్టర్ ఆతనిభార్య సారా, కుమార్తెపేటన్‌కూడా ఈప్రమాదంలో మృతిచెందారు. మొత్తం పరిహారంలో వెన్సెకు 16 మిలియన్ డాలర్లు, చెస్టర్ కుటుంబానికి 15 మిలియన్ డాలర్లు చెల్లించాలని కౌంటీకి ఆదేశాలు జారీచేసారు. జ్యూరీ తీర్పు చదివిన వెంటనే వెనెస్సా బ్రియాంట్ భావోద్వేగంతో కన్నీటిపర్యంతం అయి కోర్టు ఆవరణనుంచి వెళ్లిపోయింది ఇన్‌స్టావేదికగా తన భర్త కూతురు జియానాఫోటోను షేర్‌చేస్తూ ఆల్‌ఫరయు, ఐలవ్‌యు జస్టిస్ ఫర్‌కోబ్ అండ్ జిగి అని క్యాప్షన్ జతచేసింది.

## ఈక్విటీ సూచీలకు చివర్లో నష్టాలు



**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రోజంతా లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటలో అమ్మకాలు జోరందుకోవడంతో నష్టాల్లోముగిసాయి. దీంతో గత రెండు రోజుల వరుస లాభాలను బ్రేక్‌పడింది. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు మరోసారి 100 డాలర్ల ఎగువకు చేరడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. నిఫ్టీ ఉదయం 17,679పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభమై, చివరికి 82.50పాయింట్లు నష్టపోయి 17,522.45పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 310.71 పాయింట్లు క్షీణించి 58,774.72 పాయింట్లవద్ద నిలిచింది. మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టైటాన్ కంపెనీ, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.86 వద్ద స్థిరపడింది. థెర్మాక్స్ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా లాభపడ్డాయి. ఆర్‌బిఎల్ బ్యాంకు షేర్లు గత మూడు రోజుల్లో 23శాతం పెరిగింది. రూ.మూడు కోట్ల నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలపడమే దీనికి కారణం. ఐడిబిఐ బ్యాంకు షేర్లు 9శాతానికి పైగా పుంజుకున్నాయి. రూ.247 కోట్ల ఆర్డర్లు వచ్చిన నేపథ్యంలో పిఎస్‌పి ప్రాజెక్ట్స్ షేర్లు ఇంట్రాడేలో 6శాతానికిపైగా లాభపడ్డాయి.

## వేల కోట్ల పెట్టుబడులు కుమ్మరిస్తున్న వేదాంత



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మెటల్ ధరలు క్షీణిస్తున్నప్పటికీ ఈ యేడాది పెట్టుబడి వ్యయాలకు కోత పెట్టబోమంటూ వేదాంత లిమిటెడ్ స్పష్టం చేసింది. జింక్, ఆయిల్ అండ్ గ్యాస్, అల్యూమినియం వ్యాపారాల్లో భారీ ప్రణాళికల్లో ఉంది. 2022-23లో రెండు బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్లు వేదాంత తెలియచేసింది. దేశీయ మినరల్స్ అండ్ మెటల్స్ పరిశ్రమపై ఎన్‌ఎండిసి, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో విషయాలు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో సుమారు మూడు బిలియన్ డాలర్లు మూలధనాన్ని వెచ్చించనున్నట్లు వేదాంత 57వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులనుద్దేశించి కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18 బిలియన్ డాలర్ల ఉంచి మరో ఎనమిదేళ్లలో 100 బిలియన్ డాలర్ల కంపెనీగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ సెమీ కండక్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటుకు ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారులలో ఒకటైన ఫాక్స్‌కాన్‌తో వేదాంత ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా రెండులక్షల ఉద్యోగాలు లభించనున్నాయి. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ వేదాంత లిమిటెడ్, దేశం అంతటా చమురు, గ్యాస్, జింక్, సీసం, వెండి, రాగి, ఇనుప ఖనిజం, ఉక్కు, అల్యూమినియం, పవర్ వ్యాపార నిర్వహణలో ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలలో ఒకటిగా నిలుస్తోంది.

## పిఎఫ్ మనీ గోల్ మాల్..రూ.వెయ్యి కోట్ల కుంభకోణం

**ముంబై, ఆగస్టు 25:** ఇపిఎఫ్ఒ కుంభకోణం ముంబైలోని కండివాలి ప్రాంతంలో ఉన్న ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చింది. కండివాలి పిఎఫ్ ఆఫీస్ సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ మచింద్ర బామ్నే, అప్పటి ఎయిర్‌లైన్ ఉద్యోగుల అక్రమ పిఎఫ్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సస్పెండ్ చేయబడినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఉద్యోగులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు ఒక ఉన్నత అధికారి నియమించబడ్డారు. బామ్నే తన స్నేహపూర్వక ఎయిర్‌లైన్‌లోని చాలా మంది దేశీయ ఉద్యోగులను మోసం చేశాడు. అంతేకాకుండా ఈ కేసులో ఉన్న వ్యక్తులు




పలు డాక్యుమెంట్లను కూడా ధ్వంసం చేసి నకిలీ పేపర్లతో ఈ మోసానికిపాల్పడ్డారు. ఈ పెద్ద పిఎఫ్ రోపిడీ స్కామ్ 2019లోనే ప్రారంభమైనప్పటికీ, లాక్‌డౌన్ సమయంలో అది వేగవంతమైందని ఇపిఎఫ్ఒకు సంబంధించిన వర్గాలు వెల్లడించాయి. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఇపిఎఫ్ఒ జెట్ ఎయిర్‌వేస్ పైలట్‌లను సంప్రదించింది. వారిని తమ భారతీయ పాన్‌కార్డ్ వివరాలను అందించాలని కోరింది. బ్యాంకు వారు పిఎఫ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి చెక్కులు అడుగుతున్నారు. విదేశీ పైలెట్లు కూడా తమ డబ్బు కావాలంటూ ఎయిర్‌లైన్ కంపెనీకి మెయిల్స్ పంపుతున్నారు. నిందితులు ఉద్యోగుల పిఎఫ్ డబ్బును తస్కరించేందుకు బోగస్ ఖాతాలు తెరచి, ఆపై జెట్‌ఎయిర్‌వేస్ సహా ఇతర కంపెనీల్లో క్లెయిమ్‌లను మోసపూరితంగా సెటిల్ చేసినట్లు ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు ప్రభాకర్ బానాసురే తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘన, పన్ను ఎగవేత కారణంగా ఇపిఎఫ్ఒ సుమారు రూ.1000 కోట్ల నష్టపోయినట్లు ఆయన వెల్లడించారు. నిందితులకు కఠిన శిక్ష పడుతుందని, ఈ విషయం ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి దృష్టికి వెళ్లినట్లు ఆయన చెప్పారు. రూ.1000 కోట్లను ఇంటి దొంగలు మాయం చేసిన వ్యవహారంలో సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో జెట్ ఎయిర్‌వేస్ పిఎఫ్ ఖాతాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని డిమాండ్ చేశానని ప్రభాకర్ బాణాసురే తెలిపారు.

## ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** తమ 2021 అప్‌డేటెడ్ ప్రైవసీ పాలసీపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విచారణ చేపట్టడాన్ని సవాలుచేస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్ దాఖలుచేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదని తేల్చి చెప్పింది. విచారణను కొనసాగించాలంటూ గతంలో ఏకసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించిది. దీంతో సిసిఐ వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీపై విచారణ కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. 2021 జనవరిలో వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం, యూజర్లు వాట్సాప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీంతో దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొంది. వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని కోరింది. ఐటి చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. చివరకు ఈ విషయంలో వెనక్కి తగ్గిన వాట్సాప్ పాలసీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది.




## ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**ముంబై, ఆగస్టు 25:** దేశంలోని మేజర్ ఐటి కంపెనీలన్నీ వేరియబుల్ పే విషయంలో ఉద్యోగులకు షాకివ్వగా దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ టిసిఎస్ మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోంది. మొదటి త్రైమాసికంలో తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లిస్తున్నట్లు స్పష్టం చేసింది. జూన్ త్రైమాసికంలో సీనియర్ ఉద్యోగులకు వేరియబుల్ పే రోల్ అవుట్‌ను టిసిఎస్ ఒక నెల ఆలస్యం చేసిందన్న నివేదికల నేపథ్యంలో టిసిఎస్ ఈ క్లారిటీ ఇచ్చింది. పలు నివేదికల్లో తెలిపినట్లు 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి-జూన్ త్రైమాసికంలో సి3ఎ, సి3బి, సి4, ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపు ఆలస్యం చేయడం లేదని తెలిపింది. సాధారణ ప్రక్రియ ప్రకారం వేరియబుల్ పే ఒకటి లేదా రెండు నెలల్లో చెల్లిస్తామని, ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేదని పేర్కొంది. 100శాతం చెల్లిస్తామని టిసిఎస్ ఉద్యోగులకు భారీ ఊరటనిచ్చింది. కాగా మార్జిన్‌లపై ఒత్తిడి, సప్లై చెయిన్‌సమస్యలు, టెక్నాలజీలో కొత్త పెట్టుబడుల కారణంగా ఇన్ఫోసిస్, విప్రోతో సహా ఇతర ఐటి మేజర్లు కూడా తమ ఉద్యోగుల వేరియబుల్ వేతనాన్ని తగ్గించడమో, లేదా ఆలస్యం చేసిందని వార్తలు వెలువడిన విషయం విదితమే. ముఖ్యంగా విప్రో సి-సూట్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లకు మేనేజర్ల వేరియబుల్ పేని కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఫ్రెషర్స్ నుంచి టీమ్ లీడర్ల వరకు గ్రేడ్‌లలోని ఉద్యోగులు మొత్తం వేరియబుల్ పేలో 70శాతం మాత్రమే పొందనున్నారని తెలుస్తోంది.




## వాణిజ్యం

### ఎయిర్‌టెల్‌లో మిట్టల్ వాటా పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారతీ ఎయిర్‌టెల్‌లో చైర్మన్ సునీల్ మిట్టల్ తన వాటాను మరింత పెంచుకోబోతున్నారు. ఈ మేరకు సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న టెలికం కంపెనీ సింగ్‌టెల్‌కు ఎయిర్‌టెల్‌లో ఉన్న వాటా నుంచి 3.3 శాతం వాటాలను కొనుగోలు చేయనున్నారు. ఇది పూర్తిగా షేర్ల కొనుగోలు ఒప్పందం. దీని విలువ దాదాపు రూ.12,895 కోట్లు. ప్రమోటర్ సంస్థ భారతీ టెలికం పేరు మీదుగా ఈ ఒప్పందాన్ని పూర్తిగా చేయనున్నారు. 90 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికానున్నట్లు సమాచారం. దీంతో కంపెనీలో మిట్టల్ కుటుంబ వాటా 24.13 శాతానికి చేరనుంది. సింగ్‌టెల్, భారతీ గ్రూప్ గత రెండు




దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. అయితే సింగ్‌టెల్ తమ వ్యాపార విస్తరణ, 5జి అమలు కోసం మూలధన పెట్టుబడి అవసరాల నిమిత్తం కొన్ని సంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహారించుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఎయిర్‌టెల్‌లో వాటాలను విక్రయిస్తోంది. భారతీఎయిర్‌టెల్ ప్రమోటర్ కంపెనీ అయిన భారతీ టెలికంలో మిట్టల్ కుటుంబానికి నేరుగా 6.04శాతం, సింగ్‌టెల్‌కు 13.8శాతం వాటాలున్నాయి. తాజా ఒప్పందం తర్వాత ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.7శాతానికి చేరుతుందని కంపెనీ పేర్కొంది. దీంట్లో 19.2 శాతం పరోక్షంగా భారతీ టెలికం ద్వారా, 10.5శాతం నేరుగా ఎయిర్‌టెల్‌లో వాటాలుంటాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఎయిర్‌టెల్ ప్రస్తుత మార్కెట్ టర్నోవర్ రూ.4.15 లక్షల కోట్లుగా ఉంది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 97 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 119 |
| విత్ స్కిన్ | (with skin) | 173 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 196 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.